4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | గురువారం 24 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 172/ పేజీలు : 8 / వెల : రూ.5/-




భారత్‌తో పెట్టుకుంటే ఇంతే మరి..!



## అల్పపీడనం అలెర్ట్..!!

### తెలంగాణకు అతిభారీ రెయిన్ అలెర్ట్..

- బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలుగురాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి
- తెలంగాణలో ఈనెల 26 వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయి
- అటు ఏపీలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయి
- ఇప్పటికే హైదరాబాద్‌లో ఉదయం 6 నుంచే పలుచోట్ల ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి
- ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారాయి
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ

మరోవైపు ఏపీలో ఎన్టీఆర్ జిల్లా రాత్రంతా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మైలవరంలో వాగులూ, వంకలూ ప్రవహిస్తున్నాయి

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలుగురాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో ఈనెల 26 వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయి. అటు ఏపీలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం సూచించింది.

2



## పవనన్న స్వాగ్ నాకు చాలా ఇష్టం

పవర్ స్టార్ పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలి

మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు

# ట్రంప్ 25 సార్లు అన్నారు

### భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధినేత ట్రంప్ 25 సార్లు చెప్పారు

### ...దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్

- కేంద్రం ఏమని చెబుతుంది.. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..? కానీ అలా చెప్పలేరు
- ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి..
- కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు
- ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు. అది వాస్తవం.. : రాహుల్‌గాంధీ

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధినేత ట్రంప్ 25 సార్లు చెప్పారని దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..? కానీ అలా చెప్పలేరు. అయినా, అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి.. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు. అది వాస్తవం.. " అని



రాహుల్ గాంధీ పేర్కొన్నారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణు యుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధవిమానాలు కూలిపోయినట్లు పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్లు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.



## యూకేతో ఫ్రీ ట్రేడ్... అగ్రిమెంట్..!

### మన దేశంలో భారీగా ధరలు తగ్గే వస్తువులు ఇవే..

మూడు సంవత్సరాల చర్చల తర్వాత, భారత్, యునైటెడ్ కింగ్‌డమ్‌లు ఒక కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA)పై సంతకం చేశాయి. ఈ ఒప్పందం ద్వారా ఆల్కహాలిక్ పానీయాలు, ఆటోమొబైల్స్, ఇతర వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు తయారీదారులకు లాభం చేకూరుతుంది. 2



## శ్రీశైలం జలాశయానికి... కొనసాగుతున్న వరద

### రెండు గేట్లు ఎత్తి నీరు విడుదల

**సున్నిపెంట సర్కిల్:** పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జలాశయం రెండు రేడియల్ క్రస్ట్ గేట్లను 10 అడుగుల పైకెత్తి స్పిల్‌వే ద్వారా 55,048 క్యూసెక్కులు.. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 66,948 క్యూసెక్కులను అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల నుంచి 39,168, సుంకేసుల జలాశయం నుంచి 36,975 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి 883.80 అడుగులు ఉండగా.. నీటి నిల్వ 208 టీఎంసీలుగా నమోదైంది.

2

## ఇక.. డబ్బు లేకుండానే గ్యాస్ సిలిండర్లు..!!

లబ్ధిదారులు సిలిండర్ బుక్ చేసిన వెంటనే, తగిన రాయితీ మొత్తం ప్రభుత్వమే లబ్ధిదారుల డిజిటల్ వాలెట్ లేదా బ్యాంక్ ఖాతాలో ముందుగా జమ చేయనుంది. ప్రభుత్వం నుంచి నగదు రాగానే.. లబ్ధిదారులకు


# దుబాయ్‌ని చూస్తుంటే నాకు.. అసూయ వేస్తుంది..!!

ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్.. ఆ దేశాన్ని చూస్తుంటే తనకు అసూయ వేస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు.

### ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్..

- దుబాయ్‌లో పర్యాటక ప్రాంతాలు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి
- యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం
- సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం
- నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయి.
- యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి
- ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి
- వికసిత్ భారత్ ద్వారా 2047 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది
- ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం
- రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం
- వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం : సీఎం చంద్రబాబు

2లో




**విజయవాడ :** ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్.. ఆ దేశాన్ని చూస్తుంటే తనకు అసూయ వేస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... "దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు ప ర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉం డటం సంతోషకరం. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆ లోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తు న్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధా లు ఉన్నాయి. అక్కడి జనాభాలో 40శాతం మంది భారతీయులే. 1991లో ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారింది. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భార త్‌కు అపార అవకాశాలు వచ్చాయి. వికసిత్ భార త్ ద్వారా 2047 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. ఉమ్మడి

సూర్య



# అల్పపీడనం అలెర్ట్..!!

తెలంగాణకు అతిభారీ రెయిన్ అలెర్ట్..
బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో
తెలుగురాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి
తెలంగాణలో ఈనెల 26 వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయి
అటు ఏపీలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయి
ఇప్పటికే హైదరాబాద్‌లో ఉదయం 6 నుంచే పలుచోట్ల
ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి
ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు
ఇబ్బందిగా మారాయి
అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ
మరోవైపు ఏపీలో ఎన్టీఆర్ జిల్లా రాత్రంతా ఎడతెరిపి లేకుండా
కురిసిన వర్షానికి మైలవరంలో వాగులూ, వంకలూ
ప్రవాహిస్తున్నాయి

**బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలుగురాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో ఈనెల 26 వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయి. అటు ఏపీలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం సూచించింది. హైదరాబాద్‌లో ఆగని వాన.. ఉదయం 6 నుంచే పలుచోట్ల ఇంకా వర్షం కురుస్తూనే ఉంది.**

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రసరణ మరియు ద్రోణి కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తాయి.. దీని ప్రభావం గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కాకినాడ, అల్లూరి, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్, మరియు గోదావరి జిల్లాలపై పడింది. జూలై 24 వరకు ఉరుములతో



కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. అటు తెలంగాణలో ఈనెల 26 వరకు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మరో 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ కేంద్రం. ఇప్పటికే హైదరాబాద్‌లో ఉదయం 6 నుంచే పలుచోట్ల ఎడతెరిపిలేకుండా వర్షం కురు స్తోంది. మరోవైపు ఏపీలో ఎన్టీఆర్ జిల్లా రాత్రంతా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మైలవరంలో వాగులూ, వంకలూ ప్రవాహిస్తున్నాయి. మైలవరంలోని సూరిబాబు పేట, బాలయోగి నగర్ ప్రాంతాలకు వెళ్ళే రహదారులు కొండవాగు ఉధృతి పెరగడంతో జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురంలో 22.7 సెం.మీ. వర్షపాతం నమోదైంది. యాకన్నగూడెం దగ్గర తాత్కాలిక రోడ్డు తెగిపోయింది. దీంతో వెంకటాపురం, భద్రాచలం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. తాడ్వాయి-ఏటూరునాగారం మధ్య హైవేపై చెట్లు విరిగిపడ్డాయి. అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## మిర్యాలగూడలో ఆర్టీసీ బస్సుకు నిప్పుపెట్టిన దుండగులు..!

### అర్ధరాత్రి కలకలం..

**మరో వైపు ఆర్టీసీ అధికారులు సైతం గ్రామానికి చేరుకొని బస్సును పరిశీలించారు. బస్సును తగులబెట్టేందుకు ప్రయత్నించిన వారి ఆచూకీ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని సీసీ కెమెరాలను కూడా పరిశీలిస్తున్నారు.**




నల్గొండ జిల్లాలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన కలకలం రేపింది. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో ఆర్టీసీ బస్సుకు నిప్పుపెట్టారు గుర్తు తెలియని దుండగులు. జులై 22 అర్ధరాత్రి దాటిన తరువాత ఆర్టీసీ బస్సుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. కాలిపోయిన బస్సు మిర్యాలగూడ డిపోకు చెందిన %టూ05%0047 నంబర్‌గా గుర్తించారు. రోజువారీగా తడకమళ్ల గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో నైట్‌హాల్ట్ కోసం పార్క్ చేసి ఉంచారు. ఈ క్రమంలోనే గుర్తుతెలియని ఆకతాయిలు బస్సు వెనుక భాగంలో నిప్పు అంటించడంతో మంటలు చెలరేగాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ ఘటనకు తాగుబోతులు లేదా గంజాయి బ్యాచ్ పనిగా అనుమానిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మరో వైపు ఆర్టీసీ అధికారులు సైతం గ్రామానికి చేరుకొని బస్సును పరిశీలించారు. బస్సును తగులబెట్టేందుకు ప్రయత్నించిన వారి ఆచూకీ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని సీసీ కెమెరాలను కూడా పరిశీలిస్తున్నారు.

## భారత్‌తో పెట్టుకుంటే ఇంతే మరి..!

### అందరి చూపు ప్రధాని మోదీ మాల్దీవుల పర్యటనపైనే..

**ఒకప్పుడు అధికారంలోకి రావడానికి ఆ దేశ అధ్యక్షుడు నోటికి పని చెప్పారు.. ఇండియా అవుట్ అంటూ.. అహంకారంతో చెలరేగిపోయాడు.. దీంతో వాణిజ్యం దెబ్బతింది.. పర్యాటకం కకలా వికలం అయ్యింది.. ఒకప్పుడు పర్యాటక సంపదతో బతికి బట్టకట్టిన దేశం.. ప్లీజ్ భారతీయులారా.. మా దేశాన్ని సందర్శించండి.. ఇకపై అలా అనడం.. అంటూ ప్రాథేయపడింది.. అలా అన్న దేశం ఏదో ఇప్పుడు ఓ క్లారిటీ వచ్చి ఉంటుంది.. ఆ దేశం ఏదో కాదు మాల్దీవులు..**



ఒకప్పుడు అధికారంలోకి రావడానికి ఆ దేశ అధ్యక్షుడు నోటికి పని చెప్పారు.. ఇండియా అవుట్ అంటూ.. అహంకారంతో చెలరేగిపోయాడు.. దీంతో వాణిజ్యం దెబ్బతింది.. పర్యాటకం కకలా వికలం అయ్యింది.. ఒకప్పుడు పర్యాటక సంపదతో బతికి బట్టకట్టిన దేశం.. ప్లీజ్ భారతీయులారా.. మా దేశాన్ని సందర్శించండి.. ఇకపై అలా అనడం.. అంటూ ప్రాథేయపడింది.. అలా అన్న దేశం ఏదో ఇప్పుడు ఓ క్లారిటీ వచ్చి ఉంటుంది.. ఆ దేశం ఏదో కాదు మాల్దీవులు.. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు చేసిన వ్యాఖ్యలు రెండేళ్ల క్రితం దుమారం రేపాయి.. ఈ క్రమంలో కేంద్రంలోని మోదీ సర్కార్ అనుసరించిన తీరు.. మాల్దీవుల ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టింది.. చివరకు మా దేశంలో పర్యటించండి అనేస్థాయికి మాల్దీవులు దిగజారేలా చేసింది.. దీనికి ప్రధాన కారణం.. ప్రధాని మోదీ అనుసరించిన విధానాలే.. ఆ తర్వాత క్రమంగా చైనాతో దగ్గరగా ఉండే.. మాల్దీవుల దేశం భారత్ తో బంధాలను మరింత పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటోంది.. ఈ క్రమంలో ఆ దేశ అధ్యక్షుడు భారత్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో భేటీ అయి.. పలు విషయాలపై క్లారిటీ ఇచ్చి మరి తమ దేశంలో పర్యటించాలని కోరారు.. దీంతో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాల్దీవుల పర్యటిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.. చైనా అనుకూలుడిగా కనిపించే మొహమ్మద్ ముయిజు 2023 నవంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించే దిశగా అడుగులు వేయడం.. ఇదే సమయంలో ప్రధానమంత్రి మాల్దీవుల పర్యటించడం కీలకమైన అడుగుగా భావిస్తున్నారు.

**నాలుగు రోజుల పాటు..** ఇవాళ్టి నుంచి విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ సిద్ధమయ్యారు.. నాలుగు రోజులపాటు యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవుల్లో పర్యటించనున్నారు.. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధాని మోదీ బ్రిటన్‌కి నాలుగోసారి, మాల్దీవులకు మూడోసారి వెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందు %ఖఖ%కి వేళ్తారు.. ఈ పర్యటనలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి మాల్దీవులకు వెళతారు.. జూలై 25, 26 తేదీలలో జరిగే మాల్దీవుల పర్యటన ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది.. దౌత్య సంబంధాలు దెబ్బతిన్న తర్వాత మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్తున్నారు. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య వార్షికోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొంటారు. మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా, అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు ఆతిథ్యం ఇస్తున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేత మోదీ నిలవనున్నారు. 2023 చివరలో "ఇండియా అవుట్" ప్రచారం ద్వారా అధికారంలోకి వచ్చిన ముయిజు ఇప్పుడు స్వయంగా ప్రధాని మోదీతో భేటీ కానుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ పర్యటనలో భాగంగా.. ప్రధాని మోదీ అక్కడి అధ్యక్షుడు ముయిజుతో సమావేశం నిర్వహించి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించబోతున్నారు. మాల్దీవులకు భారత్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. రక్షణ, భద్రతా సహకార సహకారాన్ని కూడా కలిగి ఉంది.. ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు 500 మిలియన్ డాలర్లు.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, పెట్టుబడి ఒప్పందంపై రెండు దేశాలు చర్చిస్తాయి. పునరుత్పాదక ఇంధనం, మత్స్య సంపద సహా కొత్త సహకార రంగాలపై పని చేస్తున్నాయి ఇరు దేశాలు.. మాల్దీవుల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో మాల్దీవుల రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలో భారత్ సాయమందిస్తోంది.

**ఇండియా అవుట్ ప్రచారం తర్వాత..** "ఇండియా అవుట్" ప్రచారం ద్వారా అధికారంలోకి వచ్చిన ముయిజు కొన్ని విధానాల కారణంగా భారతదేశం-మాల్దీవులు సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి.. ఈ క్రమంలో పలు మీడియా సంస్థలు మాల్దీవులతో సంబంధాలు తెగిపోయాయని.. ప్రచారం చేశాయి. కానీ.. మోదీ ప్రభుత్వం ద్వీప దేశానికి చురకలంటిస్తూనే.. దౌత్య సంబంధాలను తిరిగి ప్రారంభించేలా ప్రణాళికను రచించింది. ఆ ఆ "సంబంధాలను ప్రభావితం చేసే లేదా మళ్లీ ప్రయత్నించే సంఘటనలు ఎల్లప్పుడూ ఉంటాయి" అని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం మీడియా సమావేశంలో అంగీకరించారు. "కానీ అత్యున్నత స్థాయిలలో శ్రద్ధతో సహా, ఈ సంబంధానికి ఇచ్చిన శ్రద్ధకు ఇది నిదర్శనమని నేను భావిస్తున్నాను.. మేము దానిపై పని చేస్తూనే ఉన్నాము.. ఫలితం మీరు చూడటానికి ఉందని నేను భావిస్తున్నాను" అని ఆయన అన్నారు. భారతదేశం పొరుగు ప్రాంతం మొదటి విధానం మహాసాగర్ (ప్రాంతాలలో భద్రత, వృద్ధి కోసం పరస్పర సహకారం, సమగ్ర పురోగతి) దృక్పథంలో మాల్దీవులు "చాలా ముఖ్యమైన భాగస్వామి" అని మిస్రి అన్నారు.

**మాల్దీవులకు సాయం..** మాల్దీవుల మధ్య నావికా విన్యాసాలు సహా బలమైన రక్షణ, భద్రతా సహకారం ఉన్నందున, భారతదేశం దాని రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ద్వారా మాల్దీవులకు సహాయం చేస్తూనే ఉంది. "మాల్దీవులు సంక్షోభంలో ఉన్నప్పుడు భారతదేశం వారికి కీలకమైన దేశంగా ఉంది. "మాల్దీవులు సంక్షోభాలను ఎదుర్కొన్నప్పుడల్లా వారి అవసరాలకు మేము ఎల్లప్పుడూ ముందుగా స్పందిస్తాము.. బలమైన రాజకీయ సంబంధం ఉంది. ఉన్నత స్థాయిలలో క్రమం తప్పకుండా సందర్శనల ద్వారా ఇది బలపడింది" అని మిస్రి అన్నారు.

**తొమ్మిది నెలల క్రితం భారతదేశాన్ని సందర్శించిన ముయిజు..** అక్టోబర్ 2024 పర్యటన సందర్భంగా సమగ్ర ఆర్థిక, భద్రతా భాగస్వామ్యం కోసం ఉమ్మడి దార్శనికతను ముయిజు స్వీకరించారు. అది సంబంధాలకు "మార్గదర్శక చట్రం"గా మారిందని అధికారులు తెలిపారు. భారతదేశం ఇప్పటికే మాల్దీవులలో రాయితీ క్రెడిట్, కొనుగోలుదారుల క్రెడిట్ సౌకర్యాల మిశ్రమం ద్వారా అనేక అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేస్తోంది.. నాలుగు దీవులను అనుసంధానించే గ్రేటర్ మాలే కనెక్టివిటీ ప్రాజెక్ట్ ప్రధాన ప్రాజెక్టుగా ఉంది.

## దుబాయ్‌ని చూస్తుంటే నాకు...
# అసూయ వేస్తుంది

(**మొదటిపేజి తరువాయి**) ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం" అని సీఎం వివరించారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు.

## ఇక.. డబ్బు లేకుండానే...
# గ్యాస్ సిలిండర్లు..!!

(**మొదటిపేజి తరువాయి**)

గ్యాస్ ఏజెంట్లు నేరుగా ఇంటి దగ్గరే సిలెండర్లు అందించనున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో మహిళలకు గొప్ప ఊరట కలగనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



ప్రస్తుతం ఈ నిర్ణయాన్ని ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని ఆరు గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇది విజయవంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న గ్యాస్ ఏజెన్సీల సహకారంతో ఈ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రస్తుతం అర్హులకు కూటమి ప్రభుత్వం ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తోంది. కానీ రాయితీ జమ కావడంలో ఆలస్యంతో వినియోగదారుల్లో అసంతృప్తి వ్యక్తం కావటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఏపీపీఎస్సీ అటవీ శాఖ నుంచి
# మరో నోటిఫికేషన్ విడుదల..

### మొత్తం ఎన్ని పోస్టులంటే?

**ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీ మొత్తం 691 పోస్టులకి జులై 14న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో 100 సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖలో వరుస నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. ఇప్పటికే అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీ మొత్తం 691 పోస్టులకి




జులై 14న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో 100 సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు జులై 28 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి. ఆసక్తి కలిగిన వారు ఆగస్టు 17, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ పోస్టులకు సెప్టెంబరు 7, 2025న ఆఫ్‌లైన్ విధానంలో ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తారు. అంటే పెన్, పేపర్ విధానంలో రాత పరీక్ష నిర్వహిస్తారన్నమాట. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన వారిని మెయిన్స్ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. మెయిన్స్ పరీక్ష తేదీ తేదీలను కూడా కమిషన్ త్వరలోనే వెల్లడించనుంది. అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు సంబంధించిన అర్హతలు, సిలబస్, ఎంపిక విధానం, వయోపరిమితి, దరఖాస్తులు తదితర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చని కార్యదర్శి రాజబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించి వివరణాత్మక నోటిఫికేషన్‌ను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా బోటనీ లేదా ఫారెస్ట్రీ లేదా హార్టికల్చర్ లేదా జువాలజీ లేదా ఫిజిక్స్ లేదా కెమిస్ట్రీ లేదా మ్యాథమెటిక్స్ లేదా స్టాటిస్టిక్స్ లేదా జియోలజీ లేదా అగ్రికల్చర్ స్పెషలైజేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. లేదంటే కెమికల్ ఇంజనీరింగ్ లేదా మెకానికల్ ఇంజనీరింగ్ లేదా సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా శారీరక కొలతలు ఉండాలి. ఎన్‌సీసీ సర్టిపికెట్ ఉన్నవారికి అదనపు మార్కులు కలుస్తాయి. వయోపరిమితి 18 నుంచి 30 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలు కలిగిన పురుష, మహిళా అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో జనరల్ అభ్యర్థులు రూ.330 దరఖాస్తు ఫీజు కింద చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కేటగిరీకి సంబంధించిన వారు ఎలాంటి ఫీజు చెల్లించనవసరం లేదు. ప్రిలిమ్స్, మెయిన్స్ రాత పరీక్షల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.32,670 నుంచి రూ.1,01,970 వరకు జీతంగా చెల్లిస్తారు.


# యూకేతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్..!

## మన దేశంలో భారీగా ధరలు తగ్గే వస్తువులు ఇవే..

**మూడు సంవత్సరాల చర్చల తర్వాత, భారత్, యునైటెడ్ కింగ్‌డమ్‌లు ఒక కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA)పై సంతకం చేశాయి. ఈ ఒప్పందం ద్వారా ఆల్కహాలిక్ పానీయాలు, ఆటోమొబైల్స్, ఇతర వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు తయారీదారులకు లాభం చేకూరుతుంది.**

దాదాపు మూడు సంవత్సరాల చర్చల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యునైటెడ్ కింగ్‌డమ్ పర్యటన సందర్భంగా భారత్, యూకే కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA)పై సంతకం చేయనున్నాయి. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థతో భారత్ మొదటి ప్రధాన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అయిన FTA, బ్రిటిష్ పార్లమెంట్, భారత కేంద్ర మంత్రివర్గం నుండి చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాత, బహుశా ఒక సంవత్సరంలోపు అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు.

**ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌తో ఏంటి లాభం?..** ఆల్కహాలిక్ పానీయాలు.. స్కాచ్ విస్కీ జిన్‌పై దిగుమతి సుంకాలు వెంటనే 150 శాతం నుండి 75 శాతం తగ్గనున్నాయి. రాబోయే 10 సంవత్సరాలలో 40 శాతానికి తగ్గుతాయి. ఆటోమొబైల్స్.. ప్రస్తుతం 100 శాతం మించి ఉన్న %ఖఖ%-తయారీ కార్లపై సుంకాలు కోటా విధానం కింద 10 శాతానికి



తగ్గుతాయి. ఇతర వస్తువులు.. సౌందర్య సాధనాలు, సాల్మన్, చాక్లెట్లు, బిస్కెట్లు, వైద్య పరికరాలతో సహా అనేక %ఖఖ% ఉత్పత్తులపై సుంకాల భారీగా తగ్గనున్నాయి. వీటితో పాటు యూకేకు ఇండియా చేస్తున్న ఎగుమతుల్లో 99 శాతం భారతీయ ఉత్పత్తులపై సుంకం తగ్గుతుంది. FTA వల్ల ప్రయోజనం పొందే రంగాలలో వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్రాలు ఉన్నాయి. వీటిలో చాలా వరకు ప్రస్తుతం UKలో 4 శాతం, 16 శాతం మధ్య సుంకాలను ఎదుర్కొంటున్నాయి.

**ప్రయోజనం పొందే భారతీయ సంస్థలు..**

వస్త్రాలు/దుస్తులు: వెల్స్పన్ ఇండియా, అరవింద్ లిమిటెడ్.

ఫుట్‌వేర్: బాటా ఇండియా, రిలాక్సో.

ఆటోమొబైల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు: టాటా మోటార్స్, మహీంద్రా ఎలక్ట్రిక్.

ఇంజనీరింగ్: భారత్ ఫోర్జ్.

బ్రిటిష్ ప్రభుత్వ అంచనాల ప్రకారం FTA వల్ల UK, GDP దీర్ఘకాలంలో ఏటా ˇ4.8 బిలియన్లు (రూ.56,150 కోట్లు) పెరుగుతుందని తెలుస్తోంది. భారతీయ దుస్తులు, పాదరక్షలు, ఆహార ఉత్పత్తులపై తగ్గిన ధరల వల్ల బ్రిటిష్ వినియోగదారులు ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు. దాదాపు 90 శాతం UK వస్తువులపై సుంకాలను భారత్ తగ్గించనుంది. భారతదేశంలో పెరుగుతున్న వినియోగదారుల మార్కెట్‌కు మెరుగైన ప్రాప్యత ద్వారా UKకి చెందిన డియాజియో (స్కాచ్ విస్కీ) వంటి సంస్థలు, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ (టాటా మోటార్స్ యాజమాన్యం లోనివి) వంటి బ్రిటిష్ లగ్జరీ కార్ల తయారీదారులు గణనీయంగా ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు

# పెద్దఅవుట పల్లిలో రోడ్ల సమస్యను పరిష్కరించండి

**గన్నవరం జూలై 23 సూర్య న్యూస్ :** ఉంగుటూరు మండలం పెద్ద ఆవుటపల్లి లో బ్రదర్ జోసఫ్ తంబి,గుడి వెనక రోడ్లు వేయకపోవడంతో, వర్షానికి వచ్చిన నీరు,ఎటు వెళ్లకపోవడం, వల్ల రోడ్లు పూర్తిగామునిగి పోయాయి, వెళ్లి వచ్చే మార్గం నీటితో మునిగిపోవడంవల్ల,స్థానిక గ్రామస్తులు ఇబ్బందులకి గురి అవుతున్నారు.గతంలో కూటమి ప్రభుత్వం రోడ్ల సమస్యపరిష్కారం చేస్తా మని, చెప్పి ఇంకా రోడ్డు వేయకపోవడం వల్ల ఊరికి ఇలాంటి దుస్థితి వచ్చింది అని స్థానిక ప్రజలు వాపోతున్నారు, గ్రామ పర్యటనలో భాగంగా,



ప్రజల అభ్యర్థన మేరకు రోడ్లు వేస్తాం, అనినియోజక వర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, చెప్పారు. త్వరగా ఈ సమస్యను, పరిష్కరించాలని ప్రజలు, గ్రామ పెద్దలు కోరుకుంటున్నారు.పాఠశాలకు పిల్లలు వెళ్లే మార్గం, మొత్తం బురద తో కూడిన రోడ్డుగా మారింది, తద్వారా అనేక సమస్యలు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారు, ఊరి రోడ్డు సమస్య త్వరగా పరిష్కరించాలని గ్రామ పెద్దలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పంప్ హౌస్‌కు జల హారతి ఇచ్చిన...
## వాల్మీకి చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ జులై 23 సూర్య న్యూస్:** మండల పరిధిలోని గుండ్లకొండ వద్ద ఉన్న పంప్ హౌస్‌కు జల హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాల్మీకి చైర్మన్ కప్పట్రాళ్ల



బొజ్జమ్మ పాల్గొని హారతి ఇచ్చారు. కాలువలకు నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. నీటి విడుదలపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, బత్తిన ఉచ్చిరప్ప, రామారావు, రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### యాదవులను తిరుమల తిరుపతి దేవస్థానములకు శాశ్వత చైర్మన్‌తో పాటు
## ముగ్గురు కమిటీ సభ్యులకు అవకాశం కల్పించాలి

**కర్నూలు జులై 23 సూర్య న్యూస్ :** అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్ సింధు నాగేశ్వరరావు యాదవ్ అయ్యన్న యాదవ్ కేంద్రరాష్ట్ర



ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం భక్తులు నిత్య దర్శనం వస్తున్నారంటే అందుకు ప్రధాన కారణం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారి కష్టం ఎంతో ఉందన్నారు. రేజాంగ్ రాజ్ కలశ యాత్ర కర్నూలుకు చేరుకోవడంతో పెద్ద ఎత్తున యాదవులు చేరుకొని యాత్రకు ఘన స్వాగతం పలికారు. యాత్రకు ముందు ద్విచక్ర వాహన ర్యాలీ, కోలాటం నృత్యాలు నిర్వహిస్తూ నగరం మొత్తం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న యాదవ్, తిక్కన్న యాదవ్, శేష ఫణి యాదవ్, సింధు నాగేశ్వర రావు, శంకరాస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ హరికిషన్, చంద్ర యాదవ్, వరుణ్ యాదవ్, బిజెపి నాగరాజు యాదవ్, శ్రీరాముల యాదవ్ తో పాటు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## స్వర్ణముఖి బ్రిడ్జి వద్ద అత్తను చంపిన అల్లుడు

**నాయుడుపేట జూలై 23 సూర్య న్యూస్:** మండల పరిధిలోని అయ్యప్ప రెడ్డి పాలెం గ్రామం సగుటూరు చెంగమ్మ (47) w/o వీర రాఘవయ్య, అల్లుడు వెంకయ్య (27)



నాయుడుపేట మండలం పండ్లూరు గ్రామం అతను చంపి స్వర్ణముఖి నదిలో పూడ్చిన అల్లుడు కూతురుని కాపురానికి పంపించట్లేదు అని అత్తను చంపిన అల్లుడు గ్రామంలో చెంగమ్మ కనిపించక పోవడంతో అల్లుడు మీద అనుమానంతో వెంకయ్య ని నిలదీసిన గ్రామస్తులు గ్రామస్తులకు నేనే చంపానని తెలిపిన వెంకయ్య పోలీసులకు సమాచారం ఇచ్చిన గ్రామస్తులు పోలీసుల అదుపులో వెంకయ్య స్వర్ణముఖి నదిలో మృతదేహాన్ని బయట తీయడానికి తాసిల్దార్ కోసం పోలీసులు సమాచారం ఇచ్చారు.అనంతరం మృదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పులివెందులలో పడకేసిన పారిశుద్ధ్యం...!


**సచివాలయ సిబ్బందే..ఇంజనీరింగ్ అధికారులా..?**

**మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ అధికారులే లేరా..!**

**బదిలీపై వెళ్లిపోయిన ఇంజనీరింగ్ విభాగం...!**

**పులివెందులకు ఏ ఒక్క అధికారి రాలేదంట..?**

**పులివెందుల టౌన్ జులై 23 సూర్య న్యూస్:** పులివెందుల పురపాలిక ఆవరణంలో పడకేసిన పాశుద్ధ్యం, పారిశుద్ధ్యన్ని తొలగించాల్సిన పురపాలిక సిబ్బంది,




ఉన్నతాధికారులు అంటే, పురపాలిక డి ఈ, ఏఈలు, ముఖ్యంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేకపోవడంతో సిబ్బంది తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు? దీంతో పట్టణ పరిధిలోని రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సరఫరా, అస్తవ్యస్తంగా తయారైందనే ఆరోపణలు లేకపోలేదు? పులివెందుల పురపాలక పరిధిలో అభివృద్ధి పనులు జరగాలన్న అందుకు సంబంధిత అధికారులు ఉండాలి? కానీ పురపాలిక పరిధిలో ఒక డి ఈ, ముగ్గురు ఏఈలు ఉండాల్సి ఉండగా, ఒక్కరు కూడా లేకపోవడంతో పులివెందులలో పారిశుద్ధ్యం పడకేసింది అని చెప్పొచ్చు? కానీ మున్సిపల్ కమిషనర్ సచివాలయ వార్డు అమ్యూనిటీస్ సెక్రెటరీ లతో నెట్టుకొస్తున్నారు?. కానీ సచివాల సిబ్బందికి ఎలాంటి అనుభవం లేని అనుభవం లేని బాధ్యతలు? ఎలా అప్పగిస్తారు? ఆ సచివాల సిబ్బందికి సానిటరీ పై అవగాహన ఉందా? అవగాహన లేదా? అనే విషయాలు కమిషరు తెలుసుకొని వారికి విధులు నిర్వర్తించాలే గాని? కమిషనర్ ఇష్టం వచ్చినట్లు..? అనుభవం లేని..? అధికారులను? నియమిస్తే ఏమి లాభం..? అదలా ఉంచితే వైకాపా ప్రభుత్వ హయాం లో జరిగిన అభివృద్ధి పనులు ఎక్కడి వేసిన గొంగల్లా తయారయ్యాయి..? ఒకపక్క సిబ్బంది కొరత? మరోపక్క విజిలెన్స్ విచారణ పేరుతో? పులివెందుల అభివృద్ధిపై విజిలెన్స్ కాలయాపన పేరుతో పులివెందుల అభివృద్ధిపై నీలి మేఘాలు కమ్ముకున్నాయనే చెప్పవచ్చు..!

## మూడో రోజు కొనసాగుతున్న నిరసన దీక్షలు

**పార్వతీపురం జూలై 23 సూర్య న్యూస్:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోవసతి గృహాల్లో వైద్యం సిబ్బందిని (ఏ ఎన్ ఎమ్ ) లను నియమిస్తామని చెప్పిన గిరిజన మంత్రి సంధ్యారాణి



ఇచ్చిన,చెప్పిన మాట ప్రకారం వైద్య సిబ్బంది ని నియమించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం మూడో రోజు నిరసన దీక్షలు కొనసాగింది.ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ యోగ డే కోసం ఖర్చు చేసిన డబ్బుతో ఏ ఎన్ ఎమ్ లను నియమించి పదేళ్ల గిరిజన విద్యార్థులకు వైద్య సేవలు చేసి గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడావచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు చందు, ఆఫీవాసి ఆరోగ్య సిబ్బంది శ్రీ రంజని, రజిని, గౌరిశ్వరి,స్వాతి, సృజన, శ్యామల, చిన్నమ్మి, కాంతమ్మ, జయమ్మ, విజయ, అంజలి, నందిని, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏలూరు కు మార్చాలని వినతి

**చింతలపూడి జూలై 23 సూర్య న్యూస్ :** రెవెన్యూ డివిజన్ నూజివీడు నుండి మార్చాలని,చింతలపూడి,లింగపాలెం, మండలాలను ఏలూరు రెవెన్యూ డివిజన్ లో



మార్చాలని కోరుతూ బుధవారం చింతలపూడి పర్యటనకి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి అనిత కు ప్రజా సంఘాలు తరుపున వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ నూజివీడు లో కలపడం వల్ల విద్యా,వ్యాపార, రైతు లు వివిధ పత్రాల కోసం నూజివీడు వెళ్ళాలి అంటే సరైన రవాణా సౌకర్యం లేదని,అందులోనూ కోర్టు,కలెక్టర్ కార్యాలయం అన్ని ఏలూరు లోనే ఉన్నాయి అని ,అలాంటిది రెవెన్యూ డివిజన్ ఒక్క దాని కోసం నూజివీడు వెళ్ళాలి అంటే ఇబ్బంది పడాల్సి వస్తుంది అని హోం మంత్రి అనిత దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్, సిపిఐ, సిపిఎం, జనసేన పార్టీల తరుపున వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అజాద్, సిపిఐ నాయకులు టి.బాబు, గురవయ్య, అలెగ్జాండర్, కృష్ణ, మాణిక్యాల రావు, సిపిఎం నాయకులు ఆర్.సత్య నారాయణ, సూర్యకుమార్, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కొవ్వూరు జూలై 23సూర్య న్యూస్ :** జిల్లాపరిషత్ హైస్కూల్ లో మంగళవారం రోజు చాగల్లు నేలటూరు లయన్స్ క్లబ్ శ్రీ రాజేశ్వరి కంటి వైద్యశాల సంయుక్తంగా ఉచిత కంటి





వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. శిబిరం ను ఆత్మా మాజీ చైర్మన్ పొట్రు సిద్దార్థ శంకర్ ప్రారం భించారు. విద్యార్థులు గ్రామస్తులు 712 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 25 మందికి కళ్ళజోళ్ళు అవసరమని12 మందికి మెరుగైన పరీక్షలు చేయాలని నిర్ధారించారు.కార్యక్రమంలో హెచ్ ఎం వెంకట రామారావు, లైన్స్ జోన్ చైర్మన్ కోడి నాగేశ్వరరావు, కార్యదర్శి కోట నాగేశ్వరరావు, ఫాస్ట్ అర్సీ పిచ్చికల, వి.సత్యనారాయణ, లయన్స్ కోడి శ్రీనివాసరావు, దొడ్డా వెంకట్రావు,ఆళ్ళ సత్తిబాబు, నల్లూరి అప్పారావు, చెల్లుబోయిన వెంకటరెడ్డి,గ్రంధి రాంబాబు, కోడూరి ప్రసాద్, కోడి సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో వాహనాల టోల్ గేట్ కు బహిరంగ వేలం పాట

**గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య**

**వేంపల్లె జూలై 23 సూర్య న్యూస్:** రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం లో బుధవారం వాహనాల టోల్ గేట్ కు ఒక సంవత్సరం కాలానికి సంబంధించి బహిరంగ



వేలం పాట నిర్వహించినట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.ఈ వేలం పాటలో 6 మంది టెండర్ దారులు పాల్గొన్నట్లు తెలిపారు. 16,10,000 రూపాయలకు అలిదెన గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి పాట పాడి దక్కించుకున్నట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ ఇన్స్ పెక్టర్ శివయ్య, మాజీ దేవస్థాన చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఆలయ సూపరింటెండెంట్ సుభాష్, రవి కుమార్ రెడ్డి, మురళీ కృష్ణ, ఆర్కేవ్యాలీ పోలీస్ సిబ్బంది ,గండి ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన...
## మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వే కోడూరు జూలై 23 సూర్య న్యూస్:** ఆర్కే కళ్యాణ మండపం నందు వికలాంగుల పెన్షన్ దారుల సంక్షేమ సంఘం స్టేట్ చైర్మన్ జోరోపల్లి నర్సింహులు(ఆంధ్రయ్య ) వెంకటసుబ్బమ్మ



కుమారుడు జోరోపల్లి సంతోష్ పద్మశ్రీల పరిశుద్ధ వివాహానికి వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, సినియర్ నాయకులు ఎల్విమోహన్ రెడ్డి,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి,వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ పెంచలయ్య, రెడ్డయ్య,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కనకరాజు, తిప్పన దుర్గయ్య,హాజరత్ రెడ్డి, నవీన్, ప్రభాకర్, పాల్గొన్నారు.

### వైసీపీ పార్టీలో చేర్చుకున్నామని...
## చెప్పడం విడ్డూరం


**పాణ్యం జులై 23 సూర్య న్యూస్:** పాణ్యం మండలం పరిధిలోని తమ్మరాజు పల్లె గ్రామం నుండి మంగళవారం నాడు కోడె శేషయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పది కుటుంబాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో చేర్చుకున్నమని



చె ప్పడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర టిడిపి లీగల్ సెల్ కార్య దర్శి లాయర్ బాబు బాబు అన్నారు.గత 2019, 2024 శాసన ఎన్నికల్లో ఆ కుటుంబాలు వైసిపి పార్టీకి పనిచేసిన కుటుంబాలు.ఆ కుటుంబాలతో తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధాలు లేవు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో గాని తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో అ కుటుంబ సభ్యులు ఎప్పుడు పాల్గొనలేదు వైసిపి గ్రామ నాయకుడు ఆ 10 కుటుంబాలు తీసుకుని వస్తే ఆ కుటుంబాలు ఏ పార్టీకి చెందిన వారిని విచారించక వైసీపీ పార్టీ వారికే మళ్లీ వైసిపి కండవాలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. పాణ్యం నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన తర్వాత వైసీపీ నాయకుడు నాకు తెలుగుదేశం పార్టీ తో సంబంధాలు ఉన్నాయని చెప్పుకోవడంతోనే ఆయన అన్నదమ్ముల పిల్లల్ని తీసుకెళ్లి వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుని సమక్షంలో వైసిపి కండువాలు కప్పి వైసిపి పార్టీ వారిని వైసిపి పార్టీలో చేర్చారన్నారు ఈ విషయం జిల్లా అధ్యక్షులకు తెలియకపోవచ్చు అన్నారు.ఈ విధంగా ఎందుకు చేశారో వారి విజ్ఞతకే వదిలిపెట్టామన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ దుబాయ్ శీను, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోరుకంటి ఎర్రమల నాయుడు, బూత్ ఇన్చార్జులు కృష్ణ, స్వామి ప్రతాప్ పాల్గొన్నారు.

## వీధి లైట్లు సమస్యలను పరిష్కరించండి

**దేవనకొండ జులై 23సూర్య న్యూస్:** మండల కేంద్రంలో 9వ వార్డు కాలనీలలో కరెంటు స్తంభాలు, వీధిలైట్లు లేక పురవీధులు అంధకారంలో మగ్గుతున్నాయని కాలనీవాసులు చాంద్ భాషా పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల ముందు వీధిలైట్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా రాత్రిపూట ప్రజలు సంచరించాలంటే పాముల, విష సర్పాల బెడదతో బెంబేలెత్తుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఇండ్ల ముందు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు.



### ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ఫ్లెక్సీల వివాదం
# పరిష్కరించాలి: దళిత నాయకులు

**లేనిపక్షంలో జులై 24 వ తేదీ ఎస్పీ కార్యాలయంముట్టడి ...రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుమర్తి చిన్న మాదిగ**

**కొవ్వూరు జూలై 23 సూర్య న్యూస్ :** నియోజకవర్గం పసివేదల లో ఫ్లెక్సీల వివాదం నేపథ్యంలో తాళ్లపూడి లో పలువురు దళిత నాయకులు నక్కా చిట్టిబాబు కార్యాలయంలో మంగళవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దళితులకు రక్షణగా ఉండే ఎస్సీ కమిషన్ చైర్మన్ కి సంబంధించిన ఫ్లెక్సీలను పెండ్యాల. అచ్చి బాబు కి సంబంధించిన వర్గీయులు ఫ్లెక్సీలను చించి వేయడం జరిగిందని ఇలాంటి వైఖరి సరికాదని కమిషన్ అంటే ఒక పార్టీకి ఒక వర్గానికి చెందిన వారు కాదని దళితులకు ఏ కష్టం వచ్చినా సమస్య వచ్చినా అండగా ఉండే ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కు ఇలా జరగడం బాధాకరంగా ఉందని అన్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించి దళితుల మనో భావాలను దెబ్బతీయడం సరికాదని దీనిని ఖండిస్తున్నామని అన్నారు. వివాదాలకు దారి తీసే చర్యలు చేసిన వారిపై తక్షణమే దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని లేని



ఎడల ఈ నెల 24 వ తారీఖున జిల్లా ఎస్. పి. కార్యాలయం ముట్టడి రాష్ట్ర వ్యాప్తంగా దళితుల సత్తా ఏమిటో చూపడం జరుగుతుందని అన్నారు. ఆకుమర్తి చిన్న మాదిగ మాట్లాడుతూ ఎలక్షన్ ముందు చంద్రబాబు నాయుడు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని ఇప్పుడు విషయాన్ని తప్పు దోవ పట్టించడానికి నాపై వైసిపి అనే ప్రస్తావన తీసుకువస్తున్నారని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు మానుకోవాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా దళితులకు ఏ సమస్య వచ్చినా మా పోరాటాలు ఉంటాయని అన్నారు.కొవ్వూరులో అహంకారానికి, ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరాటంగా దీనిని భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి పసలపూడి బోస్, జిల్లా తెలుగు యువత నాయకులు నామా, సురేంద్ర కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు పొరోజు జయరాజు, కొప్పాక నరసయ్య, మెరుపో వెంకట్రావు, కొప్పాక పోసియ్య, మల్లిపూడి రాంబాబు, గెల్లా నాగులు, వీధి రాజు, గెల్లా మణిదీప్, కొడమంచిలి వెంకట్రావు మరియు పలు గ్రామాల దళిత నాయకులు పాల్గొన్నారు.

# అధికారి మారినా మారని బోర్డు..!

### సమాచారం ఎవరిని అడగాలి

**చౌడేపల్లి జులై 23 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గల సచివాలయం 1లో అధికారులు మారి నెలలు గడుస్తున్నా ఇప్పటికి సమాచార హక్కు చట్టం 2005 బోర్డు




లో మాత్రం ఇంకనూ గతం లో పనిచేసిన అధికారుల పేర్లు దర్శనమిస్తున్నాయి. ఐతే అనునిత్యం మండల కేంద్రంలో గల సచివాలయానికి ఎందరో ప్రజలు వస్తుంటారు, వెళ్తుంటారు.ఐతే ఏదైనా సమాచారం కావాలంటే ఎవరిని అడగాలని ప్రజలు వాపోతున్నారు. ఐతే సదరు సచివాలయం లో ఉద్యోగస్తులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ఏదైనా పనిపైన వెళ్తే ఇంకోచోటికి వెళ్ళమని చెప్తున్నారు. ఐతే సదరు సచివాలయం లో పారదర్శకత జవాబుదారీతనం కరువైనది. కావున అధికారులు వెఃటనే స్పందించి తగుచర్యలు తీసుకొని, సమాచార హక్కు చట్టం బోరను. సరిచేయగలరని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ విజేత స్కూల్‌లో తిలక్ జయంతి వేడుకలు

**తాళ్ళపూడి జూలై 23సూర్య న్యూస్ :** స్వరాజ్యం నా జన్మ హక్కు అంటూ దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన దేశ భక్తుడు బాల గంగాధర్ తిలక్ అంటూ ఆయన చిత్ర




పటానికి నివాళులు అర్పించారు శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ తెలిపారు. బుధవారం తిలక్ జయంతి సందర్భంగా స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అకడమిక్ ఇంచార్జ్ ఎం కరుణ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు తిలక్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి బహుమతులు అందచేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరిష్మా, గంగా రత్నం, సలోమి, మేరీ కిరణ్మయి, చంద్రిక, ఆలీ తదితరులుపాల్గొన్నారు

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట్లో సంతోషాలు

### టీడీపీ సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున

**దేవనకొండ జూలై 23 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలతో మమేకమయ్యే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం బుధవారం దేవనకొండ



మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో బూత్ ఇంచార్జ్ సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో నిర్వచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, క్లస్టర్ ఇన్చార్జి సుభాన్ లు పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మరియు ప్రభుత్వం అమలు చేయబోయే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నియోజకవర్గానికి అన్నా క్యాంటీన్లు, యువతకు ఉద్యోగ అవకాశాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దకోట్లయ్య, సందుపాలెం లాలప్ప, చింపిరన్న, లింగన్న, వలి, రవికుమార్, తిప్పన్న,లింగన్న,లక్ష్మన్న,ఎర్రమల, ఐ టిడిపి రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి సన్మానం

**సి. బెళగల్ జులై 23 సూర్య న్యూస్:** మండలంలోని కొత్తకోట సచివాలయం నందు ఐదు సంవత్సరాల సేవలు అందించి బదిలీ అయిన సచివాలయ సిబ్బంది కె.దత్తాత్రేయ



డిజిటల్ అసిస్టెంట్, ఖాజా బాషా వెల్ఫేర్ అసిస్టెంట్,షరీఫ్ హార్టికల్చర్ అసిస్టెంట్, మౌనిక మహిళ పోలీస్, ఎం.జ్యోతి ఏఎన్ఎం మరియు మోహన్ సర్వేయర్ లను గ్రామ పంచాయతీ సర్పంచ్ కె.శ్రీనివాసులు పంచాయతీ సెక్రటరీ యం. సైఫుల్లా బేగ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు . గ్రామ పెద్దలు రాజశేఖర్, తెలుగు యువత అధ్యక్షులు బోయహరికృష్ణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా డిగ్రీ చదువులు ఉండవా..!

### డిగ్రీ చదువు లేక వలస కూలీలుగా మారుతున్న విద్యార్థులు

**పార్వతీపురం జూలై 23 సూర్య న్యూస్:** ఈ రోజు స్థానిక పార్వతీపురం లో గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎదుట డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని, ఎస్ఎఫ్ఐ




ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమం చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఉపా ధ్యక్షులు కె. డేవిడ్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు అవుతున్న నేటికీ డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించ కపోవడం చాలా అన్యా యమని, రెండు నెలలు పూర్తి కా వస్తున్న ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించకపోవడం దుర్భాగ్యమని, అదేవిధంగా డిగ్రీ అడ్మిషన్లు లేకపోవడం వలన విద్యార్థులంతా వలస కూలీలకు వెళ్ళిపోయే పరిస్థితి ఏర్పడుతుందని,అనేకమైన చెడు వెసనాలకు గురవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా రాను రాను డిగ్రీ అడ్మిషన్స్ నిర్వహించకుండా పొడిగింపు చేస్తే మాత్రం విద్యకు అందరు దూరమవుతారని తెలియజేశారు.పేరుకె మన్యం జిల్లా కానీ డిగ్రీలు పూర్తి చేసుకున్న తర్వాత పై చదువులు చదువుదామంటే ఇతర జిల్లా లకు వెళ్ళి చదువుకోవాల్సి వస్తుందని, పార్వతీపురం మన్యం జిల్లా లో పీ,జీ సెంటర్ యూనివర్సిటీ, ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె. రాజు విద్యార్థులని ఉద్దేశించి నేడు జిల్లాలో ఇంటర్మీడియట్ రిజల్ట్స్ వచ్చి రెండు నెలలు అవుతున్నప్పటికీ డిగ్రీ అడ్మిషన్స్ ఇంకా ప్రారంభించక పోతే విద్యార్థులు ఎలా చదువుకుంటారు, అని ఎస్ఎఫ్ఐ గా ప్రశ్నించారు, రోజులు గా విద్యార్థులు ఖాళీగా ఉండ లేక ఐ,టి,ఐ వేటనరీ, లాంటి వృత్తి విద్య కోర్సులు చేసుకొంటున్నారు. కొందరు ఇంటికే పరిమితం అవుతున్నారు, కావున తక్షణమే డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించాలని, లేని పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హేచ్. సింహాచలం జిల్లా కమిటీ సభ్యుడు జి సురేష్, సాయి ప్రసాద్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### కార్మిక ఉద్యమాల నుంచి ప్రముఖ ప్రజా నేతగా ఎదిగిన

# అచ్యుతానందన్ కు ఘన నివాళి

**దేవనకొండ జూలై 23 సూర్య న్యూస్:** కమ్యూనిస్టు కురువృద్ధుడు, సిపిఎం వ్యవస్థాపక సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ నేటి తరానికి పోరాటాల స్ఫూర్తి అని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయం నందు సంతాప సమావేశం ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ముక్కెళ్ల అశోక్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో బి. వీర శేఖర్ మాట్లాడుతూ కామ్రేడ్ వి ఎస్ అచ్యుతానందన్(101) గత నెల 23న గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారని ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారునీ తెలిపారు. 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళకు సీఎంగా దాదాపు 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా కేరళ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా ఒకరనీ1923 అక్టోబరు 20న కేరళలో వెనకబడిన ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్ లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత అని పేర్కొన్నారు కార్మిక ఉద్యమాల్లోంచి ప్రజా నేతగా ఎదిగారని



బాల్యంలో పేదరికం కారణంగా ప్రాథమిక స్థాయిలోనే చదువు ఆపేసి దర్జీ దుకాణంలో కొబ్బరి పీచు ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ జీవనం సాగించిన అచ్యుతానందన్ ఆనాడు జరుగుతున్న అనాచివేతకు వ్యతిరేకంగా కార్మిక ఉద్యమంలో అడుగుపెట్టి 1940లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు.స్వాతంత్ర్యానికి ముందున్న ట్రావెన్‌కోర్ సంస్థానంలో భూస్వాములపై పోరాటంలో భాగంగా జైలుకెళ్లటంతో ఆరంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం అంచెలంచెలుగా ప్రజా నేతగా ముఖ్యమంత్రి స్థాయికి చేరిందనీ 1964లో సీపీఎం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారనీ 1967 నుంచి 2016 దాకా కేరళ అసెంబ్లీకి ఎన్నికైన ఆయన ఒకసారి (2006-2011) ముఖ్యమంత్రిగా మూడుసార్లు విపక్షనేతగా వ్యవహరించారనీ పేర్కొన్నారు దేశానికి అభివృద్ధి శాస్త్ర సాంకేతిక రంగాలలో, విద్యలో కేరళ ను మోడల్ గా చూపారని పేర్కొన్నారు. దేశంలో కార్మిక రాజ్యం కోసం, సమ సమాజం కోసం తీవ్రంగా ప్రయత్నించారని పేర్కొన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి విముక్తి కోసం పోరాడిన ఆయన దేశంలో అందరికీ భూమి ఉపాధి మౌలిక సదుపాయాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అదే విప్లవానికి నాంది పలుకుతుందని అభిప్రాయపడేవాడని పేర్కొన్నారు ఆయన చెప్పిన బాటలోనే నేడు దుర్మార్గమైన, వ్యాపారమైన రాజకీయాలకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడుదాం అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రజాసంఘాల నాయకులు రమేష్, రాయుడు, బలరాముడు, వెంకటేష్ ఆచారి, రంగడు, రంగన్న, మహేష్ , రాము, కార్తీక్, బండ్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### చరిత్రను తెలియని వాళ్ళు చరిత్ర ను నిర్మించలేరు అని

# రూపొందించిన చిత్రమే హరిహర వీరమల్లు

### నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవలసిన సినిమా హరిహర వీరమల్లు


**పార్వతీపురం మన్యం జూలై 23 సూర్య న్యూస్ :** నర్సిపురం సమీపంలో ఉన్న టీబీఆర్ సినిమా థియేటర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో




ఆదాడ మోహన్ రావు గారు మాట్లాడుతూ మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఒకపక్క రాష్ట్ర అభివృద్ధి కి నిరంతరం శ్రమిస్తూ ప్రజల కష్ట సుఖాలలో తన వంతు సాయం అందిస్తూ ఈ సినిమా కోసం నిరంతరం కష్టపడ్డారని భారతదేశ చరిత్రలో ఎందరో మరుగునపడిన హైందవ పోరాట యోధుల చరిత్రను నేటి తరానికి అందించడమే హరిహర వీరమల్లు సినిమా ఉద్దేశం అని గురువారం ఈ సినిమా విడుదల సందర్భంగా ఆయన ఫ్యాన్స్ కు,జన సైనికులకు, వీర మహిళలకు, నాయకులకు ఒక పిలుపునివ్వడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు చరిత్రను తెలియని వాళ్ళు చరిత్ర ను నిర్మించలేరని ఆయన అన్నారు.హరిహర వీరమల్లు సినిమాలో ఒక నాయకుడు ఈ వ్యవస్థ కోసం పోరాడే విధానాన్ని తెలుసుకోవచ్చు అన్నారు.భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయం,ఆచారాలను, ధర్మాన్ని కాపాడడం కోసం హరి హర వీరమల్లు అనే వ్యక్తి చేసే పోరాటాన్ని చరిత్రగా చిత్రీకరించారని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ ఈ సినిమాలో ఉన్న సాంస్కృతిక, సాంప్రదాయ, ఆచార, ధర్మాలను తెలుసుకొని ప్రతి ఒక్కరు చూసి అలవర్చుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు సినిమా థియేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో హుండీ లెక్కింపు కార్యక్రమం

**వేంపల్లె జూలై 23సూర్య న్యూస్ :** గండి వీరాంజనేయ స్వామి దేవస్థానము నందు బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించినట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య




తెలిపారు. 34 రోజులకు గాను ఆలయములో వున్న 7 శాశ్వత హుండీలను తెరచి లెక్కించగా అందులో నగదు మొత్తము రూ.6,55,549.00 లు మరియు మిక్సిడ్ బంగారు వస్తువులు 000.019.000 గ్రాములు, మిక్సిడ్ వెండి వస్తువులు 000.007.000 గ్రాములు,, కోవైట్ దినార్లు -11 మరియు అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.7,453.00 లు వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ అధికారి జి. మల్లికార్జున ప్రసాద్, దేవస్థాన మాజీ చైర్మెన్ కల్లూరు వెంకట స్వామి, ఆలయ ప్రధాన అర్చకుడు వి.కేసరి స్వామి , ఉప ప్రధాన అర్చకుడు వి. రాజారమేష్, చక్రాయపేట ఏపీజీబి బ్యాంకు సిబ్బంది , బందోబస్తు నిమిత్తం ఆర్కేవ్యాలీ పోలీస్ సిబ్బంది, సేవకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.

# బాలగంగాధర తిలక్ 169 వ జయంతి వేడుకలు

**ఆలూరు (రూరల్) జూలై 24 సూర్య న్యూస్:** ఆలూరు మండలంలోని తుంబలబీడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం బాలగంగాధర్ తిలక్ 169వ జయంతి



వేడుకలను ఉపాధ్యాయులు బంటనహాల్ నాగరాజు మరియు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మ హక్కు అనే నినాదంతో భారత స్వాతంత్ర్య పోరాటాన్ని మలుపు తిప్పిన మహనీయుడు లోకమాన్య బాలగంగాధర తిలక్ అని కొనియాడారు. అలాగే ఆయన దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహనీయుల బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరును ముంచుతున్న ముసురు

### ఇంకా రెండు రోజుల వరకు ఇదే పరిస్థితి

### వాగులు వంకలు పొంగుతూ రోడ్లన్ని జలమయం...అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు







**మణుగూరు జూలై 23 సూర్య న్యూస్:** ఎడతెరిపి లేకుండా మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్, వినాయక నగర్, శేషగిరి నగర్, బాలాజీ నగర్ జలమయమయ్యాయి. ప్రతి సంవత్సరం వానాకాలం వచ్చిందంటే ఇండ్లు, రహదారులు జలమయమై పోతున్నాయని మణుగూరు పట్టణ వాసులు వాపోతున్నారు. పట్టణంలోని కాలనీల్లో ఇళ్లలోకి వరద నీరు చేరి ఇంట్లో ఉన్న సామగ్రితో పాటు నిత్యవసరాలు తడిసిపొయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు, కాలువలు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రహదార్లు కూడా మోకాలోతులో జలమయం కావడంతో వాహదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చినుకు పడితే పట్టణంలోని లోతట్టు ప్రాంత కాలనీల్లో ఏ ఒక్క రహదారి కూడా నడవడానికి వీలులేని పరిస్థితి నెలకొంది. వర్షపు నీరు సాఫీగా బయటకు పోలేని పరిస్థితి. ప్రతి సంవత్సరం వర్షాకాలం ఇలా వచ్చిన వరదలకు డ్రైనేజీలు పొంగి రోడ్లపై వరద పారుతుంటే నడవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన వరదంతా బయటకు వెళ్లే మార్గం లేక ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉంటుంది. ఈ నీటిలో విపరీతమైన దోమల చేరి మలేరియా డెంగ్యూ లాంటి భయంకరమైన సీజనల్ వ్యాధులు వస్తున్నాయని అంతే కాకుండా భయంకరమైన విష సర్పాల బెడదతో భయబ్రాంతులకు గురవుతున్నామన్నారు. వరద నీరు నిల్వ ఉండడంతో మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, శిథిలావస్థకు చేరిన ఇండ్లు కూలిపోయే పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బూడిద రంగులో కురిసిన వర్షం:-** మంగళవారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా వర్షం పడుతుంది. ఈ నేపథ్యంలో బుధవారం గాంధీ బొమ్మ సెంటర్, బాపనకుంట, శివలింగాపురం ఉపరితల బొగ్గుగని పరిసర ప్రాంతాల్లో బూడిద రంగులో వర్షం కురిసింది. బూడిద వర్షాన్ని చూసి ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరైతే బూడిద వర్షం ను వింతగా చూస్తున్నారు. చాలా మంది బూడిద కలర్ లో కురుస్తున్న వర్షాన్ని సెల్ ఫోన్లలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వచ్చిన ఫోటోలు జిల్లా వ్యాప్తంగా హల్‌చల్ చేస్తున్నాయి. బూడిద వర్షం పడడానికి కారణం ఏమిటని ఆసక్తికర చర్చ మండలంలో జరుగుతుంది.

**అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు:..**నైరుతి రుతుపవనాలు వలన రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని ప్రజలు ఎవరూ బయటకు రావద్దని మండల అధికారులు ఎంపీడీఓ, శ్రీనివాసరావు, తహశీల్దార్ నరేష్, మణుగూరు సిఐ నాగబాబు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ లు అప్రమత్తం చేస్తున్నారు. అదేవిధంగా మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలువలు, వాగులు, వంకలు ఉధృతంగా పొంగిపొర్లుతున్నాయని అత్యవసరమైతే కంట్రోల్ రూమ్స్ కు ఫోన్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ముందస్తు చర్యల్లో భాగంగా సహాయక చర్యల్లో భాగంగా ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశారు. బుధవారం ఉదయం భద్రాచలం ఆర్డీవో దామోదర్ మణుగూరు పట్టణంలోని వరద ముంపుకు గురైన సుందరయ్య నగర్ లో స్థానిక మండల అధికారులతో కలిసి పర్యటించారు. వరద నీరు నిల్వలు ఉండడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కూటమి ప్రభుత్వంతో ప్రజలకు
# ఒరిగిందేమీ లేదు

**- ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**ఇచ్చిన హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వం అంటూ మండిపడ్డ ఎమ్మెల్యే**

**ఆలూరు (రూరల్ )జూలై 23 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చి 14 సంవత్సరాలు గడిచిన ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బీ. విరుపాక్షి అన్నారు.




ఈ సందర్భంగా బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతున్న ప్రజలకు మంచి చేయడం లేదని,ప్రజలకు ఇచ్చిన హామీల గురించి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కానీ సూపర్-6 హామీలు గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.చంద్రబాబు నాయుడు ఎలక్షన్ సమయంలో ప్రతి అక్క చెల్లెమ్మలకు ఆడబిడ్డ నిధి కింద ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది మహిళలకు ఇస్తానని చెప్పి ఇప్పుడు చూస్తే పట్టించుకోవడం లేదన్నారు.సాక్షాత్తు రాష్ట్ర మంత్రివర్యులు అచ్చంనాయుడు మొన్న మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్ ను అమ్మాలని చెప్పారనీ, అలాంటప్పుడు రాష్ట్రాన్ని సంక్షేమం వైపు ఎలా నడుపుతారని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు.తమ నాయకుడు వైస్ జగన్మోహన్ రెడ్డి ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా, కరోనా కష్టకాలంలో కూడా బటన్ నొక్కిన ఘనత తమ నాయకుడిదని కొనియాడారు.తల్లికి వందనం పథకం కూడా తల్లుల ఖాతాలో 50 లక్షల మంది ఉంటే కేవలం 30 లక్షల మందికి మాత్రమే వేశారన్నారు.లిక్కర్ స్కామ్ లో కక్ష పూర్వకంగా వైఎస్ఆర్సిపి నాయకులను అరెస్ట్ చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. ఇలాగే చేస్తే త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయని, కూటమి ప్రభుత్వం చేసే ప్రతి ఒక్క అన్యాయాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు.

## స్వర్ణ రథోత్సవంలో ఆదిదంపతుల విహారం

**శ్రీశైలం(దేవస్థానం)జులై 23 సూర్య న్యూస్ :** శ్రీశైల క్షేత్రంలో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీ ఆదిదంపతులు స్వర్ణ రథోత్సవం లో విహరించారు.





ఆరుద్రోత్సవంలో భాగంగా శ్రీ స్వామి అమ్మవారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక ము, అన్నాభిషేకము, విశేష పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరము స్వర్ణ రథోత్సవం జరిపించబడింది. ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో వెలసిల్లాలని, అతివృష్టి, అనా వృష్టి నివారించబడాలని,ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడి పంటలతో తులతూగాలని, జనులు అందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తదనంతరము రథా రూఢులైన శ్రీ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. అనంతరము భక్తుల శివనామ స్మరణతో వేదం మంత్రాల నడుమ ఉదయ కాలములో ఈ స్వర్ణ రథోత్సవము ప్రారంభం అయింది. గంగాధర మండపం నుండి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి గంగాధర మండపం వరకు రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ స్వర్ణ రథోత్సవములో పలు కళాబృందాల కోలాటం, డోలు వాయిద్యంతో పాటు పలు జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయ నృత్యం నామ సంకీర్తన( భజన) కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ రథోత్సవంలో ఆలయం శ్రీనివాసరావు, అర్చక స్వాములు, వేదపండితులు పలు విభాగాల అధికారులు, పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### మురికి కాలువ నుండే ప్రజలకు...
# తాగునీటి సరఫరా

**ఆలూరు (రూరల్) జూలై 23 సూర్య న్యూస్:** మండలంలోని కురుకుంద గ్రామ దళితవాడపై పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు



అధికారులు తీరుపై మండిపడుతున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ గ్రామంలో దళితవాడకు తాగునీరు అందించే పైపులైను మురికి కాలువ నుండి వచ్చినా.. అధికారులు స్పందించడం లేదని దీంతో తాము చేసేదేమీ లేక మురికి కాలువపై నుండి సరఫరా అయ్యే నీటిని తాగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మురికి కాలువలో నుండి వచ్చిన పైపులైను ఎక్కడైనా లీకేజీ జరిగితే ఇక రోగాల బారిన పడటం ఖాయమని అధికారులు వెంటనే దీనిపై చర్యలు చేపట్టాలని వారు కోరారు.

### టారో టెక్స్ మో ఆద్వర్యంలో రైతులకు...
# అవగాహనా సదస్సు

**చౌడేపల్లి జులై 23 సూర్య న్యూస్ :** గత డెబ్బైసంవత్సరాలు గా అత్యంత ప్రజాధారణ పొందిన ట్యారో, టెక్స్ మో మోటార్ కంపెనీ ఆద్వర్యంలో చౌడేపల్లి, సోమల,



పెద్దపంజాణి మండలం లో గల రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత డెబ్బై సంవత్సరాలనుండి ప్రజలకు మన్నికగా,ప్రజలకు చేరువైన ట్యారో, టెక్స్ మో మోటార్లను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ రాజేష్, సీనియర్ ఇంజనీర్ ప్రత్యూష, ఏ. యస్. ఓ సాయి సుజన్, చౌడేపల్లి డీలర్లు శ్రీనివాసులు రెడ్డి, పురుషోత్తం రెడ్డి,మూడు మండలాల రైతులు పాల్గొన్నారు.

### మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో...
# అరకొర చిన్నారుల వ్యాక్సిన్...?

**10 గంటల నుంచి 1గంటకే ముగింపు...! ... గర్భిణీ స్త్రీలు, చిన్నారులు వ్యాక్సిన్ అందక పోయిన పర్వాలేదా...?**

**పాడేరుజూలై 23 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకునీ గర్భిణీ స్త్రీలకు, చిన్నారులు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండేందుకు గాను వారంలో బుధవారం, శనివారం సబ్ - సెంటర్స్ లో లేదా అంగన్వాడీ కేంద్రాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన వ్యాక్సిన్ మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అరకొరగానే చేస్తునా సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నెల 23 న బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సబ్ - సెంటర్స్ లో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు మాత్రమే చేశారు. వాస్తవానికి వ్యాక్సిన్ సాయంత్రం 4 గంటల వరకు చేయాలి అదేమీ కాదని ముందుగానే దుకాణం సర్దేసిన పరిస్థితి.... మరో విషయం ఏమిటంటే వ్యాక్సిన్ రోజు ముందుగానే దుకాణం సర్దేసిన 2 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ రీటాన్ చేయడం విలేకర్ల కంట పడింది. ఇదేంటి 4 గంటల వరకు చేయాల్సిన వ్యాక్సిన్ 2 గంటలకే తీసుకొస్తున్నారని అడిగితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ మీటింగ్ ఉందని చెప్తూ లోపలికి పారిపోయిన పరిస్థితి. స్టాఫ్ మీటింగ్ కోసం చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు వేయాల్సిన వ్యాక్సిన్ సజావుగా వేయకుండా గాలికి వదలేయవచా...?




అనేది ప్రశ్న...? గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగ చేస్తున్న సమయం ఉదయాన్నే అందరికీ సాధ్యం కాదు. ఇది తెలిసి కూడా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం కొసమెరుపు. వారం పాటి మిగతా రోజులు కాదని బుధవారం వ్యాక్సిన్ రోజు సమావేశాలు పెట్టుకోవచ్చా...? వ్యాక్సిన్ తీసుకున్న గర్భిణీ స్త్రీలు కావచ్చు, చిన్నారులు కావచ్చు అబ్జర్ వేశాన్లో ఉండాలి. పొరపాటున వైద్య సిబ్బంది ముందుగానే వెళ్ళిపోతున్న సందర్భంలో జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరు...? గతంలో అనేక చోట్ల వ్యాక్సిన్ వికటించి చిన్నారులు మృతి చెందిన పరిస్థితి లేక పోలేదు. ఇంత నిర్లక్ష్యంగా ఉండడం, వ్యాక్సిన్ రోజు స్టాఫ్ మీటింగ్ ఉందని చెప్పి వెనక్కి రప్పించిన వారి పై చర్యలు తీసుకుంటారో...? లేదో వేచిఉండాల్సి ఉంది.

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరణ :** ఇదే అంశం పై అల్లూరి జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడునీ వివరణ కోరగా...ముందుగానే (2గంటలకు) వ్యాక్సిన్ ముగిస్తే తప్పేముందని, వేసిన వ్యాక్సిన్ వల్ల ఎవరికెమైన జరిగిందా..? బుధవారం స్టాఫ్ మీటింగ్ పెట్టకూడదని రూల్ ఏమైనా ఉందా...? సిబ్బంది ఇష్టం అని వివరణ ఇవ్వడం జరిగింది.. కాకపోతే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కూడా సిబ్బంది తప్పులను వెనకేసి వస్తున్నారంటే వైద్య ఆరోగ్య శాఖ వ్యవస్థ గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారో దీని బట్టి అర్థం చేసుకోవాలి.

## ఆటో డ్రైవర్లకు సీఐ కీలక సూచనలు

**పాణ్యం జులై 23 సూర్య న్యూస్:** ఆటోలలో పరిమితికి మించి ఎక్కించడం ద్వారా ప్రమాదాలు జరిగి అనేక ప్రాణాలు గాల్లో కలుస్తున్నా,గాయాలపాలై అంగవైకల్యం వస్తున్నా



ప్రజల్లో,ఆటో డ్రైవర్ల లో మార్పు రాకపోవడం బాధాకరం. కుటుంబాలు గడవక పనుల కోసం వెళ్తున్న కూలీలను కాసులకు కక్కుర్తి పడి ఆటో డ్రైవర్లు అధిక మంది కూలీలను ఆటోలలో ఎక్కించడం, ఆటోలు అతివేగంగా వెళ్ళడం ద్వారా అధికంగా ఆటో ప్రమాదాలు జరుగుతున్నాయి.ఎక్కడ చూసినా ఒక్కో ఆటోలో 20 నుండి 25 మంది కూలీలు ఆటోలలో ప్రయాణం చేయడం నిత్యం కనిపిస్తుంది.ఈ పరిమితికి మించి ప్రయాణాల పై పోలీసులు అక్కడక్కడ చర్యలు చేపట్టినా పరిస్థితిలో మార్పు మాత్రం రావడం లేదు.నంద్యాల జిల్లా పాణ్యం మండలం లో పరిమితికి మించి ప్రయాణికులతో వేగంగా వెళుతున్న ఆటోల పై సీఐ కిరణ్ కుమార్ రెడ్డి దృష్టి సారించారు.బుధవారం ఉదయం ఎక్కువ మందితో ప్రయాణించే ఆటోలను ఆపి కూలీలకు,డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అతివేగం,ఓవర్ లోడ్ తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని సూచించారు.పరిమితికి మించి ఆటోలలో ఎక్కడం,అతివేగంతో కూలీలను ఎక్కించు కొని అడ్డూ అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్టుగా అతివేగంతో నడపడం, కూలి పనుల కోసం వెళ్లి మీ ప్రాణాలకు ఫణంగా పెట్టొద్దని,మీ పిల్లలను కూడా పరిమితికి మించి ఆటోలలో పంపవద్దని, ఆటోడ్రైవర్లు విధిగా ఇన్సూరెన్స్ కట్టాలని,రోడ్ ట్యాక్స్ చెల్లించాలని, లైసెన్స్ ఉండాలన్నారు.వాహనాలను అతివేగంగా నడపరాదన్నారు,ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపడం చేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ

**కాకినాడ /సామర్లకోట జూలై 23సూర్య న్యూస్:** ఆషాడమాసం పురస్కరించుకుని బాలాత్రిపుర సుందరి అమ్మవారి కి చీర, సారే సమర్పించే కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సామర్లకోట స్టేషన్ సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం నుండి పిండి వంటలు, పసుపు, కుంకుమ, స్వీట్లు, పండ్లు,చీరలు,గాజులతో




అమ్మవారి చీర సారే ను భీమేశ్వర స్వామి ఆలయంలో బాలత్రిపుర సుందరి అమ్మవారు ఆలయానికి ఊరేగింపుగా తీసుకువెళ్ళి సమర్పించారు. అంతకుముందు శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి ఎమ్మెల్యే చినరాజప్ప చేరుకునీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి చీర సారే సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా భీమేశ్వరస్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్ది ఆలయంలో ఉన్న బాలాత్రిపుర సుందరి అమ్మవారిని వివిధ రకాల కాయగూరలతో శాకాంబరి దేవిగా అలకరించి లక్ష పసుపు కొమ్ములతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, అడబాల కుమార స్వామి,వల్లూరి దొరబాబు,వల్లూరి బుల్లియ్య పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా మీనాక్షి నటరాజన్
# జన్మదిన వేడుకలు

**మణుగూరు జూలై 23 సూర్య న్యూస్:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ఫైర్ బ్రాండ్ మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ముఖ్యఅనుచరులు గోపి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతినిత్యం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తిత్వం కలిగిన వారని కొనియాడారు. రాజకీయ నైపుణ్యం, ముందస్తు ప్రణా ళికలు, విశ్లేషణలు చేస్తూ అంతరగతంగా ఉన్న కలహాలను తొలగిస్తూ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తున్న మహిళ మణి మీనాక్షి నటరాజన్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మహిళ మండలి...**మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన సుందరయ్య నగర్, వినాయక నగర్, బాలాజీ నగర్ లో రేణుకా అక్షర మహిళ మండలి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ మహిళ విభాగం పినపాక నియోజకవర్గ కన్వీనర్, కో-కన్వీనర్ మణుగూరు మండల కన్వీనర్, కో- కన్వీనర్ నాయకురాలు వరద బాధితులను పరామర్శించారు. వరద బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## శ్రీశైల మల్లన్న సేవలో ఎమ్మెల్యే బుడ్డా

**శ్రీశైలం(దేవస్థానం) జులై 23 సూర్య న్యూస్:** శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి అమ్మవార్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆయనకు ఈవో శ్రీనివాస రావు, అధికారులు, అర్చక స్వాములు ఆలయ మర్యాద లతో ఆహ్వానం పలికారు. ఆ యన వెంట మండల టీడీపీ ఇన్చార్జ్ వై. యుగంధర్ రెడ్డి తదితరులు ఉన్నారు. అంతకంటే ముందు ఎమ్మెల్యే కు నాయకులు, కార్య కర్తలు ఘనంగా స్వాగతం పలికారు.



# ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలి

**వనవాసీ గౌరవ అద్యక్షులు బివిఎస్ఎల్**

**చర్ల జూలై 23 సూర్య న్యూస్:** విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ గౌరవ అద్యక్షులు, విశ్రాంత ప్రభుత్వ ప్రదానోపాధ్యాయులు బివిఎస్ఎల్ నర్సింహారావు ఉద్బోదించారు. చర్లకు చెందిన కిరాణా వ్యాపారి మీసాల శ్రీరామ్మూర్తి - రమావతి దంపతుల కుమార్తె మీసాల కల్పన వర్ధంతి సందర్భంగా సోదరుడు శ్రీనివాస్ - సుమతి దంపతులు వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు ఒక క్వింటా బియ్యం, ఒక పూట భోజనం, పండ్లు, స్వీట్స్ అందచేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అద్యక్షతన జరిగిన సమావేశంలో బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడారు. వనవాసీ సంస్థ గిరిజనుల అభ్యున్నతి కొరకు పనిచేస్తోందని వెల్లడించారు. పేద విద్యార్థులకు ఉచిత వసతి కల్పించి విద్యనభ్యసింపచేయడమే కాకుండా గ్రామాలలో ప్రత్యేకంగా ఆచార్యులను నియమించి అక్కడి వారికి విద్యాభోదన అందిస్తోందని వెల్లడించారు. వర్షాకాలంలో ఆదివాసీ గ్రామాల ప్రజలు వాగులు దాటి మైదాన ప్రాంతాలకు రాలేకపోవడంతో కూరగాయలు దొరకక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి ఇంటి వద్దనే కూరగాయలు




పండించుకొనేందుకు ఉచితంగా విత్తనాలను పంపిణీ చేస్తోందని వెల్లడించారు. వసతిగృహ విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు నిలయ కమిటి సభ్యులు శ్రీనివాస్ వంటి దాతలను సమీకరించి వితరణలు చేయించడం అబినందనీయమన్నారు. ఇటువంటి దాతల సహకారాన్ని వృదా చేయకుండా విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సమయం వృదా చేయకుండా, ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలు వింటే చదువుపై ఆసక్తి పెంపొందుతుందని, తద్వారా ఉత్తమ మార్కులు సాదించడం తధ్యమని అన్నారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాదించినపుడు శ్రీనివాస్ - సుమతి దంపతుల వంటి దాతల ఆశయాలు సిద్దిస్తాయని, దీంతో తాము అందించిన సహకారానికి పరిపూర్ణత లబించిందన్న తృప్తి దాతలకు కలుగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దాత మీసాల శ్రీనివాస్, నిలయ కమిటి ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటి సభ్యురాలు పాశికంటి శ్రీదేవి, ఈర్ని కృష్ణమోహన్, పామర్తి కౌషిక్, ఇరసవడ్ల రాము పాల్గొన్నారు.

సూర్య



## కస్తూరిబా గాంధీ పాఠశాలలో కంటి పరీక్షలు

**వేముల జూలై 23సూర్య న్యూస్:** పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,వారి సహకారముతో బుధవారం వేముల లోని కస్తూరిబాగాంధీ పాఠశాల లో



కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 261 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా ఇందులో 41మందికి కంటి అద్దాలు, ఇవ్వడం జరిగింది, మరో 22మంది విద్యార్థులకు కంటి, నరాల, పరీక్ష మరియు మెల్లకన్ను ఆపరేషన్ స్పెషాలిటీ, వైద్య సలాహా కొరకు పుష్పగిరి కంటి ఆసుపత్రికి రావాల్సింది గా తెలియజేశారు. మరియు అవసరమైన వారికి మందులు ( డ్రాప్స్ )ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సిబ్బంది, మరియు స్కూలు యాజమాన్యం, పాల్గొన్నారు.

### పెద్దాపురం వ్యభిచార గృహ నిర్వాహకురాలుని

## అరెస్ట్ చేయాలి

**జిల్లా ఎస్పిని కోరిన ఐద్వా మహిళా సంఘాల ఐక్య వేదిక**

**కాకినాడ బ్యూరోజూలై 23సూర్య న్యూస్ :** పెద్దాపురంలో వ్యభిచార గృహం నిర్వహిస్తూ బాలికలను, మహిళలను ట్రాప్ చేసి ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి వారిని



బలవంతంగా వ్యభిచారంలోకి దింపుతున్న భారతి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి జిల్లా ఎస్ పి ని కలిసి కోరారు. మంగళవారం మహిళా సంఘాల ఐక్య వేదిక సభ్యులు ఎస్ పి కార్యాలయంలో జిల్లా ఎస్ పి ని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఎస్ పి దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై ఎస్పి స్పందించి విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని బాధితురాలకు నష్ట పరిహారం, పునరావాసంపై జిల్లా కలెక్టర్ కి వ్రాస్తామని హామీ ఇచ్చారు. భారతి తనను నిర్బందించి తన బిడ్డను కిడ్నాప్ చేసి తనతో బలవంతంగా వ్యభిచారం చేయించిదని కంప్లైంట్ ఇచ్చిన బాధిత మహిళ పిర్యాదుపై తక్షణమే కేసు కట్టి భారతిని అరెస్ట్ చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి, డిమాండ్ చేసారు. వ్యభిచార గృహ నిర్వాహకురాలు భారతికి సహకరించిన పోలీస్ల ను వెంటనే విధులనుండి తొలగించాలని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బాధితురాలికి తగిన రక్షణ కల్పించాలని ఐక్యవేదిక నాయకులు కోరారు. బాధిత మహిళకు పునరావాసం కల్పించాలని కోరారు. ఐక్య వేదిక నాయకులు మంగాదేవి, వెంకటలక్ష్మి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి భూలక్ష్మి ఎస్పీ ని కలిశారు.

### తుంగభద్ర నది లో గుర్తు తెలియని...

## మహిళ శవం లభ్యం

**మంత్రాలయం జూలై 23 సూర్య న్యూస్ :** తుంగభద్ర నది లో గుర్తు తెలియని మహిళ శవం బుధవారం లభించిందని మంత్రాలయం ఎస్ ఐ శివాంజల్ విలేకరుల కు



తెలిపారు. ముందుగా ఎస్ ఐ శివాంజల్ మాట్లాడుతూ తుంగభద్ర నది లో మృతి చెందిన గుర్తు తెలియని మహిళ శవం వయసు సుమారుగా 55 సం ఉంటుందని తెలిపారు బుధవారం తుంగభద్ర నదిలో తెలపడంతో మంత్రాలయం వి ఆర్ ఓ భీమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.ఎవరికైనా ఈ మహిళ గురించి సమాచారం తెలిస్తే మంత్రాలయం ఎస్ ఐ కు ఫోన్ నెంబర్ 9121101152 కు సమాచారం అందించాలన్నారు.

### మంత్రాలయం ఎంఈఓ 1 అవినీతి అక్రమాలపై

## విచారణ చేపట్టాలి..!

**ప్రైవేటు విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న ఎంఈఓ**

**ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోని ఎంఈఓ..!**

**మంత్రాలయం జూలై 23 సూర్య న్యూస్ :** ఆదోనిలోనే సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజకు



విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం ఎంఈఓ గా మరియు కోసిగి ఎంఈఓ గా పని చేస్తూ ప్రైవేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతూ ఆర్టీఈ 25% ఉచిత సీట్లు వేద విద్యార్థులకు కేటాయించాలని ప్రభుత్వం చెబుతున్న ఏ ప్రైవేట్ పాఠశాల అమలు చేయక పోయినప్పటికీ వాటిని పట్టించుకోకుండా అరకొర సీట్లు కేటాయించిన వాటికి కూడా డబ్బులు వసూలు చేస్తూ పేద తల్లిదండ్రులను వేధిస్తున్న పాఠశాలలపై కన్నెత్తి చూడకుండా ముడుపులు తీసుకొని మమా అనిపించిన ఎంఈవో పై విచారణ చేసి అలాగే మధ్యాహ్న భోజన పథకంలో అవినీతికి పాల్పడుతున్న ఎగ్స్ కాంట్రాక్టర్ గాని అలాగే చిక్కిలా కాంట్రాక్టర్ తో మరియు వంట ఏజెన్సీ తో కుమ్మక్కై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గతంలో టీచర్ ట్రైనింగ్ సంబంధించిన టేరోల్ డబ్బులు స్వాహా చేసిన ఆయనపై ఎంక్వయిరీ జరిగిన ఇంతవరకు పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏంటని వారు ప్రశ్నించారు సక్రమంగా విధులకు హాజరు కాకుండా రెండో మండలాల పేరు చెప్పి వృధాగా ప్రభుత్వ ధనం జీతం గా పొందుతున్నాడని అలాగే కొంతమంది ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో డబ్బులు తీసుకొని తమ కార్యాలయంలోనే ఉండాలని వేసిన ఇంతవరకు ఎందుకు చర్యలో తీసుకోలేదని వారు ప్రశ్నించారు ఇకనైనా అధికారులు స్పందించి అవినీతి ఎంఈఓ 1 విచారించే తక్షణమే సస్పెండ్ చేయాలని వారు కోరారు.

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న...

# హోమ్ మినిస్టర్ అనిత

**చింతలపూడి జులై 23 సూర్య న్యూస్:** పట్టణంలోని అంతోని నగర్ లో ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు నిర్వహించిన హోంమంత్రి అనితకూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్న హోం మంత్రి అనిత జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు చింతలపూడి మండలంలోని ఆంథోనీ నగర్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తో కలిసి గ్రామంలో పర్యటించారు. ముందుగా ఎమ్మెల్యే మంత్రివర్యులకు కూటమి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూరాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోంది. చింతలపూడిలో ఆదరణ చూస్తే కూటమి పాలనలో ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో తెలుస్తుందని,ఏడాదిలో రాష్ట్రానికి లక్షల కోట్ల






పెట్టుబడులు రావడమే కాక నాలుగేళ్లలో భారీస్థాయిలో పెట్టుబడులు రానున్నయన్నారు. అంతేకాకుండా మన అందరి ప్రభుత్వం మరో రెండు దశాబ్దాలపాటు అధికారంలో ఉంటుందని, అప్పుడే ఏపీ దేశంలో ఉత్తమ రాష్ట్రం అవుతుందని తెలిపారు. స్థానిక చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి దిశలో ముందుకు వెళ్తోందన్నారు. గ్రామంలో పర్యటిస్తుంటే ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల కూటమి పార్టీల మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### పార్టీలకు అతీతంగా కూటమి ప్రభుత్వం

## కట్టుబడి ఉంది

**పట్టణ ప్రధాన కార్యదర్శి మజ్జి వెంకటేష్**

**పార్వతీపురం జూలై 23 సూర్య న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదేశాలు మేరకు



పార్వతీపురం పట్టణంలో 4 వ వార్డు లో బూత్ నెంబర్ 35, 36 పరిదిలో, నేడు జోరుగా సాగిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టిన పార్వతీపురం పట్టణ ప్రధాన కార్యదర్శి మజ్జి.వెంకటేష్ , సీనియర్ నాయకులు మజ్జి కృష్ణ మోహన్ , పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్ ,గ్రంధి రామారావు ,బూత్ ఇంచార్జులు మరియు నాయకులు,కార్యకర్తలు ప్రతీ ఇంటికి వెళ్లి ఉమ్మడి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేరని యెడల,వారి సమస్యలను అడిగి తెలుసుకుని స్తానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర దృష్టికి తీసుకుని వెళ్ళి,అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## స్వాతంత్ర సమరయోధులకు ఘన నివాళి

**వేంపల్లె జూలై 23 సూర్య న్యూస్ :** జాతీయోద్యమ నాయకులలో అగ్ర భాగాన నిలిచే బాలగంగాధర్ తిలక్ మరియు విప్లవ యోధులలో ఒకరైన చంద్రశేఖర్ ఆజాద్ జయంతి




ఉత్సవాలను బుధవారం స్థానిక ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు మరియు చరిత్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబులరెడ్డి అధ్యక్షత వహించగా ,కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎం ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తులను స్మరించుకోవడం అంటే వారి ఆశయాలను ఆలోచనలను కార్యరూపంలో పెట్టడానికి మనం ముందుంటామని భావించాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్య అతిథి డాక్టర్ సతీష్ మాట్లాడుతూ బాలగంగాధర తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ ఇద్దరూ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ భారత స్వాతంత్రోద్యమం కొరకు వారు నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమని పేర్కొన్నారు. బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ విప్లవ నాయకుల్లో ఒకడైన చంద్రశేఖర్ ఆజాద్, సహచరులు భగత్ సింగ్, రాజగురు, రాజ్ సుకుదేవులు సహాయముతో అనేక విప్లవాత్మక చర్యల ద్వారా బ్రిటిష్ వారిలో భయాన్ని సృష్టించారని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామికి భక్తులు విరాళం

**కోనసీమ/ అయినవిల్లి జులై 23 సూర్య న్యూస్:** అయినవిల్లి విఘ్నేశ్వరునికి భక్తులు అందజేశారు. ఇరగవరం మండలం రేలంగి గ్రామ పులుపు అనిల్ కుమార్, లావణ్య



దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, అన్నప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా .10,000 లు ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్ర ములతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్రపటం అందజేసినారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వివిధ దర్శనాల ద్వారా స్వామి వారి ఆదాయం 1.26,421 రూపాయలు వచ్చిందని ఈవో తెలిపారు.

## హలో మాదిగ.. ఈ నెల 25న ఛలో గోదావరిఖని.!

**కొత్తగూడెం రిజియన్ ఇంచార్జీ కాజీపేట కృష్ణ**

**మణుగూరు జూలై 23 సూర్య న్యూస్:** ఈ నెల 25న గోదావరిఖనిలోని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాన్య శ్రీ మంద



కృష్ణ మాదిగ కి సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ అసోషియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మాన కార్యక్రమం జరుగుతుందని, పెద్ద ఎత్తున మాదిగ అనుబంధ సంఘాల నేతలు తరలి రావాలని కొత్తగూడెం రిజియన్ ఇంచార్జీ కాజీపేట కృష్ణ బుధవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మ శ్రీ అవార్డు గ్రహీత దళితుల ఆరాధ్యదైవం మైన మంద కృష్ణ మాదిగ రెండు దశాబ్దాల క్రితమే సింగరేణిలో పర్యటించి మాదిగ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారని పేర్కొన్నారు. సింగరేణిలో కూడా మాదిగ ఎంప్లాయిస్ స్థాపనకు మంద కృష్ణ ఆదేశానుసారమే అసోసియేషన్ స్థాపించడం జరిగిందని తెలిపారు. మాదిగ ఉద్యోగులకు సింగరేణిలో కొండంత అండగా నిలిచి నేనున్నానంటూ బెల్లంపల్లి నుండి కొత్తగూడెం వరకు భరోసా యాత్రను సాగించిన మాన్యులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా భారీ సన్మాన సభ ఈ నెల 25న సాయంత్రం 4 గంటలకు ఆర్కే గార్డెన్స్ లో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గప్రసాద్, అధ్యక్షులు బొంకూరి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని కొత్తగూడెం రీజియన్ ఇంచార్జ్ కాజీపేట కృష్ణ వెల్లడించారు. ఈ భారీ సన్మాన బహిరంగ సభ కు మాదిగ అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ సింగరేణి ఎంప్లాయిస్, పదవి విరమణ పొందిన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మోడేకుర్రు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి సత్కారం

**కొత్తపేట జూలై 23 సూర్య న్యూస్:** మోడేకుర్రు గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో 2019 నుండి 2025 వరకు గ్రామ ప్రజలకు సేవలందించిన



సచివాలయ సిబ్బందికి గౌరవ సత్కారం బుధవారం నిర్వహించా రు. గ్రామ అభివృద్ధికి తమ అంకిత భావంతో పనిచేసిన సెక్రటరీ వారికి మరియు సచివాలయ సిబ్బందికి అభినంద నలు తెలియజేస్తూ వారిచే అందించిన సేవల పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, ఎంపీ టీసీ సభ్యులు రెడ్డి శ్రీనివాస్, మరియు వార్డు సభ్యులు గన్నవరపు స్వప్న జోజి ,గంటా ఆదిలక్ష్మి, కడలి మీరా సాహెబ్, మోర్త విజయలక్ష్మి సత్యనారాయణ, మైగపుల సూర్యకుమారి అమ్మిరాజు, పంచాయతీ కార్యదర్శి రంభాల శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొని సచివాలయ సిబ్బందిని అభినందించారు.

## మాధవరం పోడు ఉపాధి హామీ రికార్డులను పరిశీలించిన ఏపీ డి ప్రతాప్

**రైల్వేకోడూరు జూలై 23 సూర్యా న్యూస్:** మాధవరం పాడు గ్రామంలో గూడూరు సుబ్రహ్మణ్యం రాజు ఫిర్యాదు మేరకు ఏపీ డి ప్రతాప్ ఏపీవో ముత్తున్ జయరావ్ మాధవరం పోడు గ్రామపంచాయతీలోని ఉపాధి హామీ కార్మికుల మస్టర్లను ఉపాధి హామీ రికార్డులను పరిశీలించారు ఈ మేరకు ఏపీ డి



ప్రతాప్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులను అడిగి వాస్తవాలను అడిగి తెలుసుకున్నా మన్నారు వచ్చిన సమాచారం రికార్డులను బట్టి పై అధికారులు పిడి దృష్టికి తీసుకువెళ్లితెలియజేసి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ముని చంద్రారావు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# బోయపేటలో మునిసిపల్ చైర్ పర్సన్ వార్డు పర్యటన

**హిందూపురం జూలై 23సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలో బోయపేట నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయపేటలో వీధి వీధి తిరిగి రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యలను పరిశీలించాము. త్వరలోనే క్రొత్త రోడ్లు, కాలువలు, స్ట్రీట్ లైటింగ్, మరియు నీటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని, చాలా చోట్ల కాలువల పైన అక్రమ కట్టడాల ఉండడం వలన కాలువలోని నీరు అక్కడిక్కడే నిలిచిపోయి కాలువ నీరు రోడ్లపైకి రావడం వలన ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతున్నారని, అందువలన అక్రమ కట్టడాలను తొలగిస్తే కాలువలోని సిల్ట్ ను తొలగిస్తామని తెలియజేశారు. అనంతరం పరిగి బస్టాండ్ వద్ద జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు





ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ సతీష్ కుమార్, పరుశురాం, టి.ఎల్.ఎఫ్. అధ్యక్షురాలు విజయలక్ష్మి, టీడీపీ నాయకులు ఆంజనేయులు, గోపి, హనుమంతు, వెంకప్ప, మంజునాథ్, మురళీ, నారాయణ, సుమో సీనా, డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. శంకర్, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఖరీఫ్ పంటలకు రైతులకు సరిపడా
## యూరియా ఎరువులు అందించాలి

**నందికొట్కూరు జూలై 23 సూర్య న్యూస్:** ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయి రెండు మాసాలు అవుతుందని జిల్లాలో రైతులు మొక్కజొన్న వరి. మిరప పత్తి కొర్ర కంది మినుము ఉల్లి




సోయాబీన్. ఉద్యానవన పంటలు వేయడం జరిగిందని గత నెల రోజులుగా అరకొర వర్షాలు పడడం జరిగింది. అయితే గత వారం రోజులుగా ఋతుపవనాలు కదలికతో వర్షాలు పడడంతో రైతులు ఎరువులు వేయడానికి సిద్ధమవుతున్న సందర్భంలో. యూరియా. డీఏపీ. వీటితోపాటు మరికొన్ని రకాల ఎరువులు రైతులకు అవసరమయ్యే ఎరువులు అందుబాటులో లేవన్నారు గతంలో రైతు సేవ కేంద్రాలలో. సహకార సొసైటీలలో. ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర ఎరువులు రైతులకు సరిపడా అందుబాటులో ఉండేవని ఖరీఫ్ సీజన్ ముందస్తుగా స్టార్ట్ అయిందని ఈ సంవత్సరం రైతులకు ఎరువులు అందుబాటులో లేవని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చైర్మన్ పదవిలో ఉన్నటువంటి శ్రద్ధ రైతుల పట్ల లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులు రోడ్లపైకి ఎక్కి క్యూలో. సొసైటీ బ్యాంకుల దగ్గర నిలబడి ఎరువులు కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని తక్షణమే రైతులకు కావలసినటువంటి యూరియా ఎరువులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో పెట్టాలని పంటలకు ఇప్పుడు ఎరువులు వేయకపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు అందువలన తక్షణమే ఎమ్మెల్యే, ఎంపీ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు లేకపోతే రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు. కాటపోగు సోమన్న ,చెరుకు చెర్ల గాబ్రియల్, పిక్కిలి శివకుమార్, కే తిరుపాలు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్బిబి బి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**

**ఆలూరు తెదేపా సీనియర్ నాయకులు వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు**

**హొళగుంద జూలై 23 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అలాగే టిడిపి పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సంక్షేమం కూడా





సాధ్యమవుతోందని వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, రాష్ట్ర తెదేపా కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మండలంలోని హొళగుంద గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు ఈబిజీ గోవింద గౌడ్ కు చెందిన పక్కనే గల సరిహద్దు రాష్ట్రం కర్ణాటకకు చెందిన మాటసూగురు గ్రామంలో అట్టహాసంగా ప్రారంభించబడిన హెచ్.పి. పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు హెచ్పిసిఎల్ రీజినల్ మేనేజర్ రామాంజనేయ ప్రసాద్, పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య, ఎస్సై దిలీప్ కుమార్, తెదేపా యువ నాయకుడు లెజెండ్ ఎన్ సి శివ ప్రకాష్, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు,తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రారంభోత్సవం అనంతరం వారు హొళగుందలోని ఎస్బి ఫంక్షన్ హాల్ లో కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం కొరకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని,అలాంటి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు మద్దతు తెలపాలని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికలలో సైతం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుకు తమ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈబిజీ రాజేంద్ర గౌడ్, ఈబిజీ భువనేష్, ఈబిజి కుటుంబ సభ్యులు, ఆలూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, పలువురు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రావణ మాసంలో భక్తులకు
## అన్ని సౌకర్యాలు కల్పించాలి

**పులివెందుల జనసేన నాయకులు దాసరి రవిశంకర్**

**వేంపల్లె జూలై 23సూర్య న్యూస్ :** గండి క్షేత్రంలో ఈ నెల 25 వ తేది నుంచి నిర్వహించబోయే శ్రావణమాస ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని,



వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పులివెందుల జనసేన నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ బుధవారం గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య ను చైర్మన్ కావలి కృష్ణ తేజ ను కోరారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు కాబట్టి వారికి తాగునీరు, బోజన సౌకర్యం, ప్రాథమిక చికిత్స తదితర సౌకర్యాలు భక్తులకు కల్పించాలని కోరారు.అనంతరం దాసరి రవిశంకర్ మాట్లాడుతూ శ్రావణ మాస ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. గండి క్షేత్రంలోని కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఉంచడానికి సహకారం అందించిన ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య కు, గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ కు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మహబుబ్ బాష ,శివ సాయినాద్ , రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ హెల్ప్ సేవలు అమూల్యమైనవి

**అత్రేయపురం జూలై 23 సూర్య న్యూస్:** బిగ్ హెల్ప్ సేవలు అమూల్యమైనవి అని ఎస్ జ్యోతిబసు అన్నారు.మండలంలోని వాడపల్లి ఉన్నత పాఠశాల యందు స్పాన్సర్ ఎ చైల్డ్




కార్యక్రమంలో భాగంగా బిగ్ హెల్ప్ విద్యార్థులకు జూన్ నెలకు సంబంధించిన స్టేషనరీ ఐటమ్స్ ను యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ .జ్యోతి బసు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎన్ వంశీకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ జ్యోతిబసు మాట్లాడుతూ బిగ్ హెల్ప్ చేస్తున్న సేవలు అమూల్యమైనవని విద్యార్థులు వీటిని ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ వి వి ఎన్ ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అచ్చుతా నందన్ ఆశయాలు కొనసాగిద్దాం: సిపిఎం

**నందికొట్కూరు జూలై 23 సూర్య న్యూస్:** కేరళ మాజీ ముఖ్యమంత్రి వి ఎస్ అచ్యుతా నందన్ ఆశయాలను కొనసాగిద్దామని సిపిఎం మండల కన్వీనర్ పీ, పక్కిరి సాహెబ్ పిలుపునిచ్చారు, బుధవారం మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించారు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పి , పక్కిరి సాహెబ్, సిపిఎం నాయకురాలు ఈశ్వరమ్మ మాట్లాడుతూ, కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు అనుభవజ్ఞుడైన అచ్యుతా నందన్ మరణం పట్ల



సంతాప వ్యక్తం చేశారు, కేరళలో వివిధ ప్రజా సమస్యలపై పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థుడైన నాయకుడని అన్నారు, 2006 నుంచి 2011 వరకు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రామిక ప్రజల సంక్షేమం కోసం అనేక శాసన పరిపాలన చర్యలు తీసుకున్నారన్నారు, కేరళలో కమ్యూనిస్టు ఉద్యమం స్థిరమైన వృద్ధిని సాధించిందని అన్నారు, కఠినమైన జీవనశైలి సామాజిక న్యాయం పట్ల అంచెంచలమైన నిబద్ధతకు పేరుగాంచిన అచ్యుతా నందన్ కేరళ రాజకీయాలపై చెరగని ముద్ర వేశారని అన్నారు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిరమ్మ, రామచంద్రుడు, శ్రీనివాసులు, నారాయణ, మధు, చక్రి, ఈదు నాయుడు, అంగరాజు, తెలిపారు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

**నందికొట్కూరు జూలై 23 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పగిడ్యాల గ్రామంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు మానుకొని గంటల



తరబడి యూరియా కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. సరిపడా ఎరువులు అందుబాటులో లేవని తమకు ఎరువుల కోసం కూడా కార్యాలయం వద్ద పడిగాపులు తీయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని గ్రామప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. నాయకులు మాత్రం రాష్ట్రంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వమే అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప, రైతులకు కావలసిన ఎరువులను అందించడంలో ఘోరంగా విఫలం అయ్యారని ఆరోపిస్తున్నారు.ప్రజా పాలన పేరిట నాయకులు ప్రసంగాలను చేస్తూ మోసపూరితమైన హామీలు ఇస్తున్నారు. తప్ప రైతులకు కావలసిన ఎరువులను అందించడంలో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని మండిపడుతున్నారు. నాట్లు వేసే సమయంలో ప్రభుత్వం రైతులకు అందించాల్సిన ఎరువులను సకాలంలో అందించకపోవడం వల్ల నాట్లు వేసే సమయం ఆలస్యం అవుతుందని, దీంతో పంట దిగుబడిలోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని వాపోతున్నారు.ఎరువులకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని రైతన్నలు చెప్పారు.వ్యవసాయ అధికారులు తక్షణమే పరిస్థితిని సమీక్షించి సరఫరా పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### పురపాలక సంఘం పాఠశాలల్లో...
## ఉపాధ్యాయులను నియమించండి

**హిందూపురం జూలై 23 సూర్య న్యూస్ :** స్థానిక పురపాలక యాజమాన్య పరిధిలో ఇటీవల నాలుగు ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్గ్రేడ్ అయ్యాయి,మొత్తం



16 మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పడ్డాయి. మొన్న జరిగిన బదిలీలు,పదోన్నతుల్లో చాలామంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించడం వల్ల , ఇతర ప్రాంతాలకు బదిలీ కావడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువ ఖాళీలు ఏర్పడ్డాయి. ఉర్దూ మీడియం పాఠశాలల్లో కొన్ని పాఠశాలల్లో కనీసం ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేక పోవడం వల్ల పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గిపోవడం కాకుండా ఉన్న విద్యార్థులు కూడా ప్రైవేటు పాఠశాలలకు తరలి పోతున్నారు. కొత్తగా ఏర్పడ్డ పాఠశాలల్లో భాషా పండితుల కొరత అధికంగాఉంది. మిగిలిన పాఠశాలల్లో ఎంజీఎం ఉన్నతపాఠశాలలో తెలుగు, వ్యాయామోపాధ్యాయులు, నేతాజీ ఉన్నత పాఠశాలలో తెలుగు,హిందీ, అజిజియా పాఠశాలలో బయాలజీ,భౌతిక శాస్త్రం,ఓరియంటల్ పాఠశాలలో సంస్కృతం,హిందీ ఉపాధ్యాయుల అవసరం ఉంది.మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థులకు తగ్గట్టు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల ఈ ప్రభావం విద్యార్థులప్రవేశాలపైన ,బోధనపైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి.కావున పురపాలక పాఠశాలల్లో డీఎస్సీ నియామకాలు జరిగే వరకు తాత్కాలిక ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లా విద్యాధికారి ప్రసాద్ బాబు కి ఏపీ ఎం టి ఎఫ్ కార్యదర్శి సిద్ధగిరిశ్రీనివాస్, రామ్మోహన్, సురేంద్ర అనంతపురం జిల్లా విద్యాధికారి కార్యాలయం లో కలిసి విన్నవించారు.గత నెలలో మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలను సజావుగా నిర్వహించినందుకు కృతజ్ఞతగా జిల్లా విద్యాధికారిని ఏపీ ఎం టి ఎఫ్ సభ్యులు సన్మానించారు.

## రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**నియోజక వర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి**

**పులివెందుల టౌన్ జులై 23 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం తరుపున రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల లోని మార్కెట్ యార్డులో ఉన్న చీని మార్కెట్ యార్డ్ ను పరిశీలించారు. గత 20 రోజులుగా చీని పంట ధర తగ్గుముఖం పట్టడంతో చినీ మార్కేట్ ను ఆయన పరిశీలించారు. టన్ను 50 వేల రూపాయలు పలికిన చీని



కాయల ధర ప్రస్తుతం 15000 రూపాయలు పలుకుతుందన్నారు. రైతులకు గాని వ్యాపారస్తులకు కానీ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలనీ సూచించారు. రాష్ట్రంలో ఉన్న చీని మార్కెట్ ఆధారం చేసుకొని ఇక్కడ కూడా వ్యాపారం చేయాలనీ తెలిపారు. ఇప్పటికే హార్టికల్చర్ హబగా చీని మరియు అరటి పంటల సాగులో రాబడిలో జీడీపీ నెంబర్ వన్ స్థానంలో ఉంది. అరటినీ గ్రేడింగ్ చేసి బాక్సులలో తరలించడం ద్వారా అధిక లాభం పొందుతున్నారన్నారు. చీని రైతులు కూడా గ్రేడింగ్ ద్వారా అధిక లాభం పొందవచ్చు అన్నారు. కూటమి ప్రభుత్వం తరఫున రైతును అన్ని విధాలుగా ఆదుకుంటామని జాతీయస్థాయిలో పులివెందుల మార్కెట్ ను తీసుకువెళ్తామని హార్టికల్చర్ హబ్ గా పులివెందులను చేస్తామని రైతులు ధైర్యంగా ఉండాలని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రత్తిలో గులాబీ రంగు పురుగు రాకుండా
## పలు జాగ్రత్తలు తీసుకోవాలి

**పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏవో డి. పాపకుమారి**

**మాచర్ల జూలై 23 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి. పాపకుమారి ఆధ్వర్యంలో బుధవారం నాడు "పొలం




పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమంలో డి. పాపు కుమారి మాట్లాడుతూ ప్రత్తి పంట సాగులో గులాబి రంగు పురుగు రాకుండా తీసుకోవాల్సిన



ముందస్తు జాగ్రత్తలను రైతులకు వివరించారు. అదేవిధంగా వివిధ పంటలను సాగు చేస్తున్న రైతులు పంటల బీమా పాలసీని కట్టుకోవాలని సూచించారు. కౌలు రైతులు కార్డుల గురించి సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి సీసీఆర్సీ కార్డులను పొందాలని తెలిపారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో కంది మినికిట్ ఎల్.ఆర్.జి - 52 రకం విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ముందుగా ఆ గ్రామంలోని పలు పత్తి పంట పొలాలను సందర్శించి, పంటలలో అధిక దిగుబడుల కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. మార్కండేయులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది జి. ప్రతాప్, బి. అంజి నాయక్, ఎస్. వెంకటేశ్వర్లు మరియు గ్రామ రైతులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బోయకొండలో సిబ్బంది చేతివాటం – పోలీసుల ప్రాథమిక విచారణ

**చౌడేపల్లి జులై 23 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం, బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు సిబ్బంది చేతివాటం చూపించి, అధికారుల కళ్ళుగప్పి దోచుకుంటున్నారు. అమ్మవారికి జంతుబలులు ఇవ్వడం ప్రధానం, ఐతే ఆంధ్రప్రదేశ్ నుండినే కాకుండా అటు కర్ణాటక, ఇటు తమిళనాడు, దక్షిణ భారత దేశం నుండి ఆది, మంగళ, బుధ, గురు వారాల్లో జంతుబలులు సమర్పిస్తూ, తమ కోరికలు తీర్చాలని, అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటుంటారు. గతం లో ఇక్కడ పెద్దబోగం, చిన్న బోగం అంటూ ఏర్పాటు చేసి ప్రస్తుతం కూడా వాటిని టెండర ద్వారా వేలం వేయడం జరిగింది. అంటే అమ్మవారికి మొక్కలు తీర్చుకొనేవారు అమ్మవారికి సమర్పించే జంతుబలులకు సంబందించి, శుభ్రంచేయడానికి, తలలను అమ్ముకోవడానికి వేలం ద్వారాపాట జరిగినది, అక్కడ వేలం పాటదారులు వారి నిబందనల ప్రకారం చిన్నభోగము, పెద్దభోగము శుభ్రపరచడం, తలలు వేలం వేసుకుంటున్నారు. ఐతే 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి పెద్దబోగమూ, చిన్నభోగము అమ్మవారి మొక్కలు చెల్లించడానికి వచ్చిన వాటినుండి అమ్మవారి కి ఆదాయం కొరకు, అలాగే ప్రతిరోజు ఎన్ని బలులు సమర్పించారనే సంఖ్య ఖచ్చితంగా ఉండాలని, ప్రతి చిన్నభోగము, పెద్దభోగము కు రెండూవందల



రూపాయలు టికెట్టు ఏర్పాటు చేసి, అందులో రశీదులను రెండుగా చేస్తూ ఒకటి భక్తులకు ఇచ్చేవిధముగా, రెండవది దేవస్థానం కు ఉండే విధముగా ఏర్పాటు చేశారు. ఐతే మొదట్లో సవ్యంగా జరిగిన వ్యవహారం, రానురాను రెండు రశీదులు కూడా భక్తులకు ఇచ్చి అక్కడ పనిచేస్తున్నటువంటి సిబ్బంది తమ జేబులు నింపుకునేవారు. పర్యవేక్షణ అధికారులు వచ్చి రశీదు పుస్తకాలు పరిశీలించకుండా ఎన్నివచ్చాయి, ఎంత వసూలు అయ్యిందని అడిగి వెళ్ళేవాళ్ళు, ఇదే అదునుగా భావించి దేవస్థానం నందు పనిచేస్తున్నటువంటి సిబ్బంది ఆరుగురు విద్వాన్ నాగముని, సోమశేఖర్ రాజు, హరిప్రసాద్, మునిశేఖర్, గంగరాజు, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు ఈ సొమ్మును స్వాహా చేసినట్లు తెలిసినది. జులై నెలలో రికారడలు, రశీదు పుస్తకాలు పరిశీలన చేయగా నలబై ఏడువేల రెండువందల రూపాయలు తేడాలున్నాయని, మొదటి నుండి పరిశీలించిన యడల ఇంకా బయట పడే అవకాశం ఉందని ఆలయ కార్యనిర్వాహణాధికారి, మరియు ఉపకమీషనర్ ఏకాంబరం తెలియజేశారు.ఈ విషయం పైన ఆయన దేవాదాయ కమీషనర్ కు పిర్యాదు చేసి, కమీషనర్ వారి ఆదేశానుసారం, చౌడేపల్లి పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు శాశ్వత ఉద్యోగికి మెమో ఇవ్వడం జరిగిందని, కాంట్రాక్టు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు ఈఓ తెలిపారు.బోయకొండ గంగమ్మ దేవస్థానం లో జరిగిన సిబ్బంది చేతివాటం పై బుదవారం చౌడేపల్లి పోలీసులు దర్యాప్తు లో భాగంగా ప్రాథమిక విచారణ చేశారు.సి.సి. పుటేజులు పరిశీలించారు.పెద్దబోగం, చిన్నబోగం సమర్పించే ప్రదేశాన్ని సందర్శించారు.

సూర్య
గురువారం 24 జూలై, 2025

## అభివృద్ధి, సంక్షేమమే...
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**అడుగడుగునా మంగళ హారతులతో మహిళల అపూర్వ స్వాగతం**

**సూపర్ సిక్స్ లో 80 శాతం హామీలు అమలు చేసాం**

**ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలి**

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**విడవలూరు జూలై 23 సూర్య న్యూస్:** ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంపని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు. ఆమె బుధవారం నాడు ఇందుకూరుపేట మండలంలోని మైపాడు కృష్ణాపురం కొరుటూరు సోమరాజు పల్లి మొత్తలు గ్రామాల్లో పర్యటించారు. మహిళలు ఆమెకు మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికారు.స్థానిక టిడిపి మరియు కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేని పరిస్థితిని చూశానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతులకు ప్రయోజనం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం 2, మత్స్యకార సేవలో, తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన సూపర్ సిక్స్ హామీలలో 80 శాతం అమలు చేసామన్నారు. గంగపుత్రులు గతంలో 10 వేలు వున్న వేట నిషేధ భృతిని కూటమి ప్రభుత్వం 20 వేలకు పెంచి వేట నిషేధ కాలంలో అందచేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఫిషరీస్ అధికారుతో మాట్లాడి అర్హులైవుండి మత్స్యకార సేవలో రాని వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని నాయకులను ఆదేశించారు. వారిని సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా తనను అమ్మలా, అక్కలా, ఆదరించి తన విజయానికి కృషి చేసిన కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ యిచ్చారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు ఆమె వెల్లడించారు.కోవూరు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్ధానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రజలకు హామీ యిచ్చారు. భావితరాల బంగారు భవిష్యత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతో పాటు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట స్టడీ కిట్స్ అందిస్తున్నారన్నారు. ఒన్ క్లాస్ ఒన్ విధానం ద్వారా ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయిందన్నారు. 15 ఆర్థిక సంఘ నిధుల ద్వారా స్థానిక సంస్థలు బలోపేతమై గ్రామీణ ప్రాంతాలలో జరుతున్న అభివృద్ధిని వివరించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక ద్వారా భవన నిర్మాణ కార్మికుల కు జరుగుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రస్తావించారు. రానున్న నాలుగేళ్లలో కోవూరు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, లాంటి మౌలిక సదుపాయాలతో పాటు పేదల సొంతింటి కల సాకారం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, పి ఎల్ రావు, చెన్నయ్య, చంద్రమోహన్ రెడ్డి, ఈదూరు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరు, రామతీర్థం శ్రీ గౌరీపురం...
# గ్రామాలలో పొలం పిలుస్తుంది

**విడవలూరు జూలై 23 సూర్య న్యూస్ :** మండలంలోని ఊటుకూరు రామతీర్థం శ్రీ గౌరీపురం గ్రామాల్లో బుధవారం నాడు మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి



పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరు వ్యవసాయ



పరిశోధన స్థానం నుంచి ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రసన్న రాజేష్, సురేఖ, హసిమా భాను విచ్చేసి వేరుశనగ పొలాలను పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రైతులకు వేరుశనగ పంటలో పాటించ వలసి నటువంటి మెలకువలు వేరుసెనగ యొక్క విత్తన మోతాదును వీలైనంత వరకు తగ్గించి మొక్కకి మొక్కకి మధ్య దూరంను పాటించవలసినదిగా సూచించడం జరిగినది. ముఖ్యంగా వేరుశనగ పొలంలో ఎక్కువగా లద్దె పురుగు ఆశించి ఉన్నదని దానికి సంబంధించి నివారణ చర్యలు సూచించడం జరిగినది. వేరుశెనగ పంటలు నెమటోడ్స్ నివారణ చర్యలు తెలియచేశారు.ప్రతి ఒక్క రైతు కూడా ఎరపంటగా బంతి మొక్కలను, ఆముదము మొక్కలను వేసుకోవడం వలన కలిగే ఉపయోగాలు తెలియజేయడం జరిగినది. కోవూరు ఏడిఏ గా. అనిత మాట్లాడుతూ వేరుశెనగ పంటకు సంబంధించి వ్యవసాయ శాఖ ద్వారా ఎన్.ఎం.ఈ.ఓ క్లస్టర్ డెమో స్కీం కింద అమలవుతున్న సబ్సిడీ వివరాలు గురించి తెలియపరచి రైతులకు సోలార్ ట్రాప్స్ మరియు లింగాకర్షక బుట్టలు మరియు పసుపు జిగురు రంగు అట్టలు వాటి యొక్క వాడకం మరియు వేరుశనగ పంటలో వాటి యొక్క ఆవశ్యకత గురించి తెలియజేయడం జరిగినది. జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వ్యవసాయ అధికారిని గీతా కుమారి వేరుశనగ పంటలో పాటించవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగినది. ఇఫ్కో మేనేజర్ లక్ష్మీనారాయణ నానో యురియా, నానో డీఏపీ మైక్రో మిక్సర్స్ కి సంబంధించిన ఉపయోగాల గురించి తెలియజేయడం జరిగినది. ఎంఏఓ సిహెచ్ఎస్ లక్ష్మి, వి ఏ ఏ ప్రవీణ్, చెంచులక్ష్మి ప్రత్యూష పాల్గొన్నారు.

# వెంకన్నను దర్శించుకునే భక్తులకు మరిన్ని సౌకర్యాలు

**ఆత్రేయపురం జూలై 23 సూర్య న్యూస్ :**







డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి కాంచిన వాడపల్లి వెంకన్న దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నా మని ఆల్ ఏ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ తెలిపారు. బుధవారం ఆయన వాడపల్లి ఆలయ పరిసరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలను పెంచుతున్నామ న్నారు. రూ.200, రూ.50, ఉచిత క్యూలైన్ల వద్ద భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఆలయంలోపల ప్రధాన దర్శన మార్గం వద్ద ద్వారాలను వెడల్పు చేసే పనులు చేపట్టమన్నారు.తద్వారా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వర్షాలు దృష్టిలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్
# సేవలు ప్రారంభం

**సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెల్లం పిలుపు**

**చర్ల జులై 23 సూర్య న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా ఆపరేషన్ థియేటర్ సేవలను ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతో మొదలు పెట్టి ఐదు ఆపరేషన్లు చేశారని తెలిపారు. తన సూచన మేరకు అధికారుల ప్రత్యేక చొరవ చూపి మారుమూల ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఈ సేవలను ప్రారంభించామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం మారుమూల ప్రాంతమైన చర్లలో నూతనంగా ఏర్పాటైన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి రావడం నిజంగా ఇక్కడి ప్రజల అదృష్టమన్నారు.ప్రారంభించడమే తడవుగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. గతంలో ట్యూబెక్టమీ ఆపరేషన్ కోసం ప్రజలు 60కిలో మీటర్ల దూరం వెళ్లి భద్రాచలం ఆస్పత్రికి వెళ్లేవారని గుర్తు చేశారు. ఇప్పుడు చర్లలో ట్యూబెక్టమీ సేవలు అందుబాటులోకి రావడంతో చర్ల పరిసర ప్రాంతాల్లోని మహిళలకు చాలా మేలు చేసినట్టయిందన్నారు. ఏది ఏమైనా ఏజెన్సీ ప్రాంతంఅభివృద్ధి పథంలోకి పయనిస్తుంటే ఇక్కడి ప్రజల మోముల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## శ్రీశైలండ్యామ్ నుండి రెండు గేట్ల ద్వారా నాగార్జున సాగర్ కి
# నీటిని విడుదల చేసిన అధికారులు

**శ్రీశైలం జులై 23 సూర్య న్యూస్:** శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుండి నీటి ప్రవాహం కొనసాగుతుండడంముతో జలవనరుల శాఖ అధికారుల సూచనల మేరకు నీటి నిలువలను పాటిస్తూ మంగళ వారము ఒక గేటు ద్వారా సాగరుకు నీటి విడుదలను ప్రారంభించి అధికారుల నిర్ణయం మేరకు బుధవారం మధ్యాహ్నం సమయంలో మరో గేటును ఎత్తడం



జరిగింది. రెండు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువ నాగార్జునసాగర్ కు 55, 140 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణమ్మ అందాలను వీక్షించడానికి పర్యాటకుల తాకిడి ప్రారంభమైంది. ఎగువ జూరాల నుండి మూడు గంటల సమయానికి విద్యుత్తు ఉత్పాదనతో మాత్రమే 39,746 క్యూసెక్కులు,సుంకేసుల నుండి 36,975 క్యూసెక్కుల కలపి 76,721 క్యూసెక్కులు నీరు చేరుతున్నాయి. అలాగే కుడికట్టు జల విద్యుత్ కేంద్రంలో 16.966 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తితో 31, 795 క్యూసెక్కుల నీటిని వినియోగించారు. అదే సమయానికి జలాశ నీటిమట్టం 883.80 అడుగులు చేరగా పూర్తిస్థాయి 885 అడుగులు. రెండు విద్యుత్తు కేంద్రాల నుండి 66,827,బ్యాక్ వాటర్ నుండి 22,468 క్యూసెక్కులు, రెండు గేట్ల ద్వారా 55, 140 క్యూసెక్కులు కలిపి మొత్తము 1,44,435 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా ప్రస్తుతం జలాశయం నందు 208.72 10 టిఎంసిలుగా నమోదు కాగా పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 215.8070 టీఎంసీలుగా ఉంది.

# నాణ్యమైన టీ పొడిని మాత్రమే వాడాలి

**పులివెందుల టౌన్ జూలై 23 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలోని పలు టీ షాపులను మున్సిపల్ కమిషనర్ రాముడు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా టీ షాపులలో వ్యాపారస్తులు వాడుతున్న టీ పొడులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా షాపుల యజమానులతో ఆయన మాట్లాడుతూ బ్రాండెడ్ కలిగిన టీ పొడులను మాత్రమే ఉప యోగించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలని వ్యాపారస్తులకు సూచించారు. నాణ్యమైన టువంటి టీ



కాఫీ పొడిని వాడి నాణ్యమైన పాలను ఉపయోగించి ప్రజలకు ఇవ్వాలని ఆయన సూచించారు పట్టణంలోని షాపులను ఆయన పరిశీలించి వ్యాపారస్తులకు తగిన సూచనలు సలహాలను అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు లైసెన్సు...
# తప్పనిసరి కలిగి వుండాలి

**:ఎస్ ఐ.తిరుపాల్ నాయక్**

**వేంపల్లె జూలై 23సూర్య న్యూస్ :** వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ అన్నారు.బుధవారం స్థానిక పట్టణంలో తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.ప్రతి వాహనదారుడు వాహనం లో వెళ్ళేటప్పుడు రికార్డులు



తమ వద్ద వుంచుకోవాలని సూచించారు. కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రామాంజనేయులు, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కక్షసాధింపులో భాగంగానే...
# మిథున్ రెడ్డి అరెస్ట్

**మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు**


**రైల్వే కోడూరు జూలై 23 సూర్య న్యూస్:** ఎంపీ మిధన్ రెడ్డి అరెస్ట్ కక్ష సాధింపు చర్య భావిస్తున్నామని రైల్వే కోడూరు మాజీ వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైసిపి రైల్వే కోడూరు ఇంచార్జ్ కొరముట్ల అన్నారు. కూట మి పాలనలో రాజకీయ కక్షతో పెద్దిరెడ్డి కుటుంబాన్ని వేధిస్తూ లేని మద్యం కేసులు సృష్టించి అరెస్టులు చేస్తున్నారని న్యాయ పోరా టంలో కచ్చితంగా విజయం సాధిస్తామని కడిగిన ముత్యం ల పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బయటకు వస్తారని




అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకుల రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు

**రావులపాలెం జులై 23 సుర్య న్యూస్ :** టిడిపి రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ జన్మదిన వేడుకలు రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో కాపు కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగాయి. అభిమానులు. పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో వచ్చి ఆకుల రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంగా రాజకీయ నేతగా కొనసాగుతూ వస్తున్న ఆకుల రామకృష్ణ ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. కాపు సామాజిక వర్గ నేతగా కాపు సంక్షేమానికి పాటుపడ్డారు. మిత్రుడు ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో చేదోడు వాదోడుగా ఉంటూ నియోజ కవర్గంలో ఆయనతో కలిసి పనిచేస్తున్నారు.తన మన అనే భేదం లేకుండా అందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రత్యర్థిని కూడా తన పలకరింపుతో దరికి చేర్చుకునే మనస్తత్వం కలిగి ఉండి అందరికీ చేరువుగా ఉన్నప్పటికీ ఆయనకి ఎందుకో పదవి చేరువుకాలేదు.మిత్రుడు నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యానందరావు ప్రోద్బలం సహాయ సహకారాలు ఉన్నప్పటికీ ఎందుకునో పదవి ఆయనకు దూరంగా ఉంటూ వస్తుంది. ఆయన అభిమానులకు ఆయనకు పదవి వస్తే మరింతగా బాగుంటుంది అనే వారికి కాస్తంత. కలవరపరుస్తుంది. చింతగా ఉంటుంది. కలవర పాటును చింతను తొలగిస్తూ ఆయనకు త్వరలోనే చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎమ్మెల్యే సత్యానందరావు ప్రాద్బలంతో మంచి పదవి అలంకరిస్తారని టిడిపి నేతలు భావిస్తున్నారు.కంఠంశెట్టి శ్రీనివాస, గుత్తుల రాంబాబు,




గుబ్బల మూర్తి, సిలూరి సతీష్, రాజు కేతా,శీను కాసా సాగర్, మైగాపుల గురవయ్య,నాయుడు, అధికారి నాగు, బండారు రాజేష్,కడియం చిన్న, బంగారం బొంతు రాంబాబు మట్ట బాలు,తదితరులు వేడుకలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పంది పంపుల వాగు ఉధృతితో రెండు గ్రామాల మధ్య

## రాక పోకలకు అంతరాయం

**ముందస్తు జాగ్రత్తలతో అధికారులు**

**మహబూబాబాద్ జులై 23 సూర్య న్యూస్:** జిల్లాలోని బయ్యారం మండలంలోని కోయగూడెం,సుద్దరేవు నుండి కంబాల పల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై పంది పంపుల




వాగు మసివాగు రెండు పోటెత్తడం తో సుద్దరేవు గ్రామ సమీపంలో ప్రధాన రోడ్డుపై వాగు నీరు పొంగి ప్రవహించడంతో రెండు గ్రామల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారి తహశీల్దార్ నాగరాజు,సిఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి బుధవారం మండలంలో వాగుల ఉధృతిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగు ఉధృతి తగ్గిన తరువాత రాక పోకలు సాగించాలని,రైతులు పొలం పనులకు వెళ్లేందుకు వాగు దాటే ప్రయత్నం చేయరాదని,చేపల వేటకు వెళ్ళి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, గ్రామస్తులకు సూచించారు. రహదారికి అడ్డుగా ట్రాక్టర్ నిలిపి రాక పోకలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది,ఆర్ఐ సందీప్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జవాన్ మురళి నాయక్ కుటుంబానికి...

## యోగా సింధూర్ తరపున ఆర్థిక సహాయం

**గోరంట్ల జులై 23 సూర్య న్యూస్:** ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన వీరజవాన్ మురళి నాయక్ కుటుంబానికి బుధవారం లక్ష



రూపాయలు చెక్కును యోగ సింధూర బృందం తరుపున అందజేశారు. మండలంలోని పుడగుండ్లపల్లి తండా గ్రామానికి చెందిన వీరజవాన్ మురళి నాయక్ తండ్రి శ్రీరాం నాయక్ మరియు తల్లి జ్యోతి బాయి ని యోగ సింధూర్ బృందం వారి నివాసానికి వెళ్లి కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా యోగ సింధూర్ వ్యవస్థాపకులు డా యోగా నారాయణ మాట్లాడుతూ వీరుల త్యాగానికి సమానమైన మాటలు ఉండవు.ఈ చిన్న సహాయము వారి కుటుంబానికి మన దేశ ప్రజల తరపున తెలియజేసే కృతజ్ఞత సంకేతం మాత్రమేయోగ సింధూర్ నిర్వాహక కమిటీ అధ్యక్షులు కె. శివ దుర్గాప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా స్టేట్ ఆర్గానిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్, డాక్టర్ ధనుంజయ, రాధిక, గోరంట్ల బిజెపి మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ, డాక్టర్ దేవిరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లైటింగ్ డెకరేషన్ టిప్ టాప్

**అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు**

**తాళ్లపూడి జూలై 23 సూర్య న్యూస్ :** తాళ్లపూడి, పోలవరం, గోపాలపురం మూడు మండలాల సౌండ్స్ షామియాన సప్లై కంపెనీ ఓనర్స్ అస్సోసియేషన్ వారు ప్రథమ



వార్షికోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మరియు కంఠమని రామకృష్ణ టూ మెన్ కమిటీ సభ్యులు మరియు మండల జనసేన అధ్యక్షులు గంటా కృష్ణ మరియు కూటమి నాయకులు హాజరయ్యారు.ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన ఇళ్లలో చేసుకొనే ఏ శుభకార్యానికైనా డెకరేషన్, షమియానా టిప్-టాప్ సామాన్లు, లతో మన ఇంటిని చక్కగా అలంకరించి రూపుదిద్దేది వీరేనని కొనియాడారు.యూనియన్ సమస్యలు మాట్లాడు కోవడానికి ఆఫీస్ ఏర్పాటు చేసుకో వడానికి త్వరలో మీకు ప్రభుత్వ స్థలం కేటాయిస్తానని, కార్పొరేషన్ లోన్లు మీరు పెట్టుకుంటే సహకరిస్తానని,అన్నారు యూనియన్ కుటుంబంతో సహా ప్రతిఒక్కరిని సత్కరించుకుంటూ, ప్రేక్షకులను అలంరించడానికి పాటలు డాన్స్ నృత్యాలు మరియు చక్కటి విందు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

### ప్రభుత్వ రేషన్ బియ్యం డీలర్లు ప్రజలకు

## సకాలంలో పంపిణీ చేయాలి

**ప్రభుత్వ నిర్బంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవు :తాసిల్దార్ భాగ్యలక్ష్మి**

**చిన్నగొట్టిగల్లు జూలై 23 సూర్య న్యూస్ :** ప్రభుత్వ రేషన్ బియ్యం డీలర్లు ప్రజలకు సకాలంలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన



చర్యలు తప్పవని తాసిల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశంలో తెలియజేశారు.ఈ సమావేశంలో తహసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 60 సంవత్సరాలు వృద్ధులు మరియు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని నిర్లక్ష్యం వహిస్తే రేషన్ డీలర్ షాపును రద్దు చేస్తామన్నారు. అంతేకాకుండా రేషన్ బియ్యం పంపిణీ లో తూకాల్లో సరి చూసుకోవాలని తూ కాల్లో తేడాలు వస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.అంతేకాకుండాడీలర్లు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలపడంతో వెంటనే డీలర్లు మాట్లాడుతూ పాకాల గోడంలలో తూకాల్లో ఒక్కో మూటకు ఒకటిన్నర కేజీ రెండు కేజీలు తక్కువగా తూకాలు వేస్తున్నారని ఇస్తున్నారని ఎన్నిసార్లు అధికారులకు సమాచారం తెలిపిన పట్టించుకోవడంలేదని అందుచేత డీలర్లు చాలా నష్టపోతున్నామన్నారు.వెంటనే స్పందించిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి పాకాల స్టాక్ పాయింట్ అధికారులపై ఉన్నత అధికారులకు తెలియజేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తమ వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ సురేంద్ర మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్ డీలర్లు మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రటరీకి సన్మానం

**హొళగుంద జులై 23 సూర్య న్యూస్:** హొళగుంద మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి తమ వంతుగా బాధ్యతాయుతంగా చేపట్టి అభివృద్ధి పరుస్తున్న సర్పంచ్ చలువది రంగమ్మ, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ తనయుడు చలువాది పంపాపతిలను మండల ఎస్ డి పి ఐ, నాయకులు,వార్డు సభ్యులు వారిని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, విధి నిర్వహణ రీత్యా తమవంతుగా బాధ్యతలు చేపట్టి, తిరిగి అదే గ్రామానికి విధి నిర్వహణ రీత్యా రావటం, గ్రామ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను వారు కొనియాడారు. అలాగే గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను వివరిస్తూ, గ్రామంలోని వివిధ కాలనీలలో త్రాగునీటి సరఫరా జరుగుతోందని వీటన్నిటికీ కలిపి ఒకే ట్యాంకు నుండి నీరు సరఫరా కావటంతో చాలా సమస్యగా మారిందని వారు తెలిపారు.ఇందుకోసం ట్యాంక్ నుండి సరఫరా కావటానికి



ఏడు ఇంచుల పైపులైనుల మరమ్మత్తు పనులను మొదలు పెట్టారని కానీ పనులు అర్ధాంతరంగా మధ్యలోనే ఆగిపోవడంతో గ్రామంలోని వివిధ కాలనీలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని వారు అన్నారు. కావున అర్ధాంతరంగా నిలిపిన మరమ్మతు పనులను వెంటనే చేపట్టి



గ్రామంలో సకాలంలో నీటి సరఫరా జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నాయకులు సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కలిసిన

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**పలు సమస్యలపై మంత్రి దృష్టికి తెచ్చిన ఎంపీ**

**పులివెందుల టౌన్ జూలై 23సూర్య న్యూస్:** కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి డిల్లీ లోని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ ను కలసి జిల్లాలోని పలు సమస్యలను లేఖల



ద్వారా మంత్రి దృష్టికి తెచ్చారు. బుధవారం డిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయం లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ ను కలిసి విద్యార్థుల రక్షణకు, ప్రజల నిత్య ప్రయాణ సౌకర్యానికిరోడ్డు - రైలు ప్రమాద నివారణకు కడప - రాయచోటి రోడ్ లోని ఎల్ సి 122 వద్దరైలు అండర్ బ్రిడ్జ్ ని అత్యవసరంగా నిర్మించాలని కోరారు.అలాగే ప్రస్తుతం తిరుపతి-షిర్డీ రైలు వారానికి ఒక్కసారే వెళ్ళే సదుపాయం ఉంది అని అలాగే ప్రయాణ సమయం దాదాపు 126 గంటలు పడుతుందని ప్రస్తుత రైలు మల్టీ-చేంజ్ రూట్లుగా వెళ్లడం వలన ఎక్కువ సమయం, ఎక్కువ ఖర్చు అవుతుంది అని, అలా కాకుండ తిరుపతి నుండి షిర్డీకి ప్రతి రోజు నేరుగా వెళ్లే రైలు సర్వీస్ ను కల్పించాలి అని తద్వారా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనీ కోరారు. అలాగే చెన్నై- అహ్మదాబాద్ మధ్య నడిచే హంసఫర్ ఎక్స్ ప్రెస్ రైలు ను కడపలో స్టాపింగ్ కల్పించాలని కోరారు. ఇందుల కు మంత్రి సానుకూలంగా స్పందించారు.

### ఘనంగా సినీ నటుడు సూర్య

## జన్మదిన వేడుకలు

**రక్తదాన శిభిరం ఏర్పరిచి రక్తం అందజేత**

**మిర్యాలగూడ జులై 23 సూర్య న్యూస్:** పట్టణంలో సినీ నటుడు సూర్య జన్మదిన వేడుకలను ఘనంగా మిర్యాలగూడ సూర్య ఫ్యాన్స్ అసోసియేషన్ అభిమాని రాయించు



నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ సూర్య అన్నయ్య జన్మదిన వేడుకల సందర్భంగా మా వంతుగా రక్తదాన శిబిరం ఏర్పరిచి 10 మంది యువకులు రక్తాన్ని ఇవ్వడం జరిగింది. ఒక ప్రాణాన్ని నిలబెట్టాలి అంటే రక్తం ఎంతో అవసరం. సరైన సమయంలో రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. సూర్య అన్నయ్య జన్మదిన సందర్భంగా మా వంతుగా రక్తాన్ని జ్యోతి హాస్పటల్ నిల్వ కేంద్రానికి డొనేట్ చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగం శ్రీధర్, లింగరాజు, శివ, సూరి, అరవింద్, సూర్య, నరేష్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ఇంటి ముందు పెట్టిన సైకిల్ మాయం

**ఎమ్మిగనూరు టౌన్ జులై23 సూర్య న్యూస్:** దొంగల్లో చాలా రకాలు ఉంటారు. బంగారం, వెండి, నగలు కొట్టేసేవారు కొందరైతే.. వాహనాలు తస్కరించే వారు మరికొందరు. అయితే ఈ దొంగ చాలా డిఫరెంట్.. ఇంటి ముందర పార్క్ చేసిన సైకిల నీ తస్కరి చాడు. ఎమ్మిగనూరు పట్టణంలోని ఇంటి ముందర పార్క్ చేసిన సైకిల్ ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని ఓ యువకుడు సైకిల్ దొంగతనం చేశాడు.2వార్డు లో అల్మాస్ అనే అమ్మాయి చెందిన సైకిల్ ని ఇంటి ముందర పార్క్ చేసిన సైకిల్ని ఎత్తుకెళ్లారు. రాత్రి యువకుడు వీధిలో అటు ఇటు తిరిగి రెక్కీ చేసి మరి సైకిల్ ని దొంగతనం చేశాడు. అయితే యజమాని ఇంకా పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చెప్పాడు.

## హరిహర వీరమల్లు బైక్ ర్యాలీ

**ఎమ్మెల్యే శ్రీధర్ మాజీ వైస్ ఎంపీపీ చెన్నరాయుడు ఆధ్వర్యంలో తరలి వెళ్లిన జన సైన్యం**

**రైల్వే కోడూరు జూలై 23 సూర్య న్యూస్:** మంగంపేట నుంచి కోడూరు వరకు నిర్వహించిన హరిహర వీరమల్లు బైక్ ర్యాలీ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ మాజీ వైస్ ఎంపీపీ గునిపాటి చెనరాయుడు



ఆధ్వర్యంలో మంగంపేట నుండి కోడూరు వరకు కూటమి నేతలు యువత జనసైనికులు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి శాతంశెట్టి నాగేంద్ర మాజీ వైస్ ఎంపీపీ గునిపాటి చెన్నా రాయుడు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హరహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా మంగంపేట నుండి భారీగా తరలివచ్చి విజయవంతం చేసిన కార్యకర్తలకు అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు పట్టణం ప్రారంభం నుండి చివరి వరకు ఆర్ సి ఆర్ రాజనాల చంద్ర వేసిన పవన్ కళ్యాణ్ వీరమల్లు బ్యానర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పిసి అండ్ బ్రదర్స్, చంద్ర వెంకటేష్, పార్టీ వేణుగోపాల్, లావులూరి చరణ్, పెద్ద ఎత్తున మంగంపేట యువత పాల్గొన్నారు.

## కంబాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**గోకవరం తంటికొండ రోడ్డులో గురువారం నిర్వహణ**

**ప్రముఖ వైద్యుల సేవలు.. ఉచిత మందుల పంపిణీ**

**ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి: కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి/ గోకవరం జూలై 23సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలోగురువారం ఒక భారీ ఉచిత మెగా



వైద్య శిబిరం నిర్వహించనున్నారు. సన్ స్టార్ హాస్పిటల్ సహకారంతో ఈ నెల 24వ తేదీన ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో ఈ శిబిరం జరగనుంది.అన్ని విభాగాల్లో వైద్య సేవలు ఈ శిబిరంలో షుగర్, గుండె, కిడ్నీ, ఎముకలు, స్త్రీల ఆరోగ్య సమస్యలు, జనరల్ మెడిసిన్ వంటి విభాగాల్లో ప్రఖ్యాత వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నారు.అలాగే అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నారు.సేవల పరంపర కొనసాగిస్తాం ఈ సందర్భంగా మాట్లాడిన కంబాల శ్రీనివాసరావు మూడు నియోజకవర్గాల్లో విశ్వహిందూ రామసేన ద్వారా ప్రజా సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నాం.విద్య,వైద్య,ఆర్థిక రంగాల్లో సహాయసహకారాలు అందిస్తూ ఎందరికో అండగా నిలుస్తున్నాం అని తెలిపారు. ప్రజలందరూఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని సురక్షితంగా చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పొలంలో విరిగిపడ్డ గాలిమర రెక్క

**గాలిమర రెక్క విరిగిపడటంతో పంటను నష్టపోయిన రైతన్న....గాలి మరలతో ప్రతిసారి నష్టపోతున్న రైతులు**

**నిద్రమత్తులో గాలి మర అధికారులు.. ఇంతగా జరుగుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు..!**

**దేవనకొండ జూలై 23 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పవన విద్యుత్తు ద్వారా రాష్ట్రంలోని కొన్ని ఎంచుకున్న ప్రాంతాలలో పవన విద్యుత్ ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేయటం కోసం పలు రకాల కాంట్రాక్టర్ల నుండి ఒప్పందం కుదుర్చుకుంది.అయితే కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా గాలి మరలను ఏర్పాటు చేశారు.దీని ద్వారా ఎన్నో ప్రాంతాలలో ముఖ్యంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.అయినా కూడా వీటిని ఏ ఒక్కరు పట్టించుకోకుండా గాలి మరల కోసం తమ పొలాలను అందించి, వారి వద్ద నుండి వారు ఇచ్చిన పైకంతోనే సరిపెట్టుకుంటున్నారు.ఇది తప్పు అని తెలిసినా చేసేదేమీ లేక గాలి మరల కాంట్రాక్టర్లకు తమ పొలాలను అప్పనంగా రైతులు కట్ట పెట్టారు. దీనిపై ఎంతోమంది ఇదివరకే గాలి మరల కోసం తమ పొలాలను ఇచ్చి వ్యవసాయాన్ని అంతరించేలా చేయొద్దని చెప్పినా చేసేదేమీ లేక తమ పొలాలను కట్టబెట్టి రైతులు పట్నం వైపు పనులు చేయడం కోసం వెళుతున్నారు.

**పంట పొలంలోనే విరిగిపడ్డ గాలిమర రెక్క:-** ఈ నేపథ్యంలోనే మండల పరిధిలోని కె.వెంకటాపురం గ్రామం సమీపంలో గల ఓ పొలంలో అమర్చిన గాలిమర రెక్క ఉన్నట్టుండి ఓ రెక్క విరిగి పెరుగుతున్న పంట పొలంలో విరిగిపడ్డది. అయితే ఇలాంటి చర్యలు గతంలో కూడా జరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని పొలం తాలూకు రైతులు గాలిమర నిర్వాహకులపై మండిపడుతున్నారు.అయితే స్థానికులు మాత్రం గాలి వానతోనే గాలి మర రెక్క విరిగి





పడ్డట్టు తేల్చి చెప్పారు. అయితే ఉన్నట్టుండి ఇలా గాలి మర రెక్క విరిగిపడటంతో







పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతన్నలు వాపోతున్నారు.గాలి మర రెక్క విరిగిపడిన సమయంలో పొలంలో ఏ ఒక్కరూ లేకపోవటంతో పెద్ద ప్రమాదమే తప్పిందని గ్రామప్రజలు అన్నారు.అయితే పంట పెరిగే సమయంలో ఇలా గాలి మర రెక్క విరిగిపడటంతో పొలంలోని పంట నష్టపోయిందని గాలి మరల అధికారులు వెంటనే స్పందించి రైతుకు నష్టపరిహారాన్ని చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గాలి మరల వల్ల ఎన్నో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు అంటున్నారు. గ్రామ ప్రజలు నిత్యం ఈ గాలి మరల వల్ల రాత్రి సమయాలలో పెద్ద పెద్ద శబ్దాలు చేస్తున్నాయనీ,వీటి ద్వారా గ్రామప్రజలు,చిన్న పిల్లలు ఎక్కువగా భయాందోళనలకు గురి అవుతున్నారనీ కూడా అంటున్నారు.ఇప్పటికైనా గాలి మరల అధికారులు స్పందించి నష్టపోయిన రైతుకు పరిహారాన్ని అందించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని ప్రజా సంఘాలు, రైతులు హెచ్చరిస్తున్నారు.

### డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న

# ముప్పిడి వెంకటేశ్వరరావు

**తాళ్లపూడి జూలై 23 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వేగేశ్వరపురం గ్రామ టిడిపి నాయకులు కైగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న





ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్ల స్థలాలకు గాను సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి అని ముప్పిడి వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజక వర్గంలో ఉన్న తాళ్లపూడి మండలోని వేగేశ్వరపురం గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు అనే కార్యక్రమంలో డోర్ టు డోర్ తిరుగుతూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ముఖ్యం గా గ్రామంలోని డ్రైన్ వ్యవస్థపై పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశాలు చేశారు.గ్రామాలలోని పారిశుధ్యం, వీధి దీపాలు, మంచినీరు, ఎప్పటికప్పుడు కూడా డ్రెయిన్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ ఉచిత గ్యాస్ డబ్బులు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అంతేకాకుండా సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక నాయకులకు గాని నాకు గాని తెలియపరచ వచ్చని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని మిగతా హామీలను కూడా ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చామన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన ఎలా ఉంది అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గ్రామాలలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం అందించబోయే ఇంటి స్థలాల కొరకు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబటి కృష్ణ, షేక్ మన్సూర్, అడ్డాల డేవిడ్ రాజు, అడ్డాల శ్రీహరి, జనిపల్లి నాగరాజు, చదలవాడ భరత్, కొప్పాక జవహర్ విజయానంద కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్

## డాక్టర్ శ్రీమతి రాయపాటి శైలజ...

**అనంతపురం :** అనంతపురం ప్రధాన కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న పలు విభాగాలను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ శ్రీమతి రాయపాటి శైలజ బుధవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు వార్డులను సందర్శించి బాధిత రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే మెటర్నటీ వార్డ్, సఖి వన్ స్టాప్ కేంద్రాలను తనిఖీ చేసి వారి పనితీరు గురించి వైద్య అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రజల ఆరోగ్యం సంక్షేమమేప్రధానంగా డాక్టర్లు ఇతర వైద్య ఉద్యోగ, సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో లైంగిక వేధింపుల నివారణ కమిటీ పనితీరుపై జిల్లా కలెక్టర్ కుఎప్పటికప్పుడు నివేదిక సమర్పిం చాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఆత్మరాంకి సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆస్పత్రి ఏవో మల్లికార్జున రెడ్డి, పలువురు వైద్యులు, జిల్లా సిడబ్ల్యూసి చైర్మన్ మేడా రామలక్ష్మి, డాక్టర్ శంషాద్ బేగం, ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న

## రాయలసీమ జోన్ 5 ఇంచార్జ్ ఎల్ఐసి నరసింహులు

**పుట్టపర్తి :** తెలుగుదేశం పార్టీ తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి తారకరామా నగర్ ఐదో వార్డులో ఇంటింటి కార్యక్రమంలో టిడిపి రాయలసీమ జోనల్ ఫైవ్ ఇన్చార్జి ఎల్ఐసి నరసింహులు పాల్గొన్నారు అక్కడి ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం చేసిన సమక్షేమం అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ ముఖ్యమంత్రివర్యులు శ్రీనారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పథకాలన్నీ కూడా మీకు అందుతాయి అంటూ అదే విధంగా నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతిపల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశల పని చేస్తున్నారని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి జై ప్రకాష్ మరియు అవార్డు నాయకులు మహిళా మణులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంపై

## అవగాహన కార్యక్రమం

**అనంతపురం :** అనంతపురం నగరంలోని సహకార శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం సాయంత్రం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా




సహకార శాఖ అధికారి శ్రీమతి అరుణ కుమారి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘాల తనిఖీ అధికారి, మరియు విభాగ సహకార అధికారి కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు ముని కృష్ణారెడ్డి, శివమ్మ, బాల గం గాధర్, శ్రీనివాసులు, రవి మరియు తదితరులు హాజరయ్యారు. ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.అల్తాఫ్ మరియు ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు సమాచార హక్కు చట్టం గురించి సవివరంగా వివరించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా అధికారులు సరిగా అమలు చేయడం లేదని, ప్రజలు దీనిపై స్పందించాలని వివరించడం జరిగింది. సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించిన తర్వాత అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పడం జరిగింది. అవగాహన కార్యక్రమాన్ని చక్కగా వివరించారని జిల్లా సహకార శాఖ అధికారి ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ప్రతినిధులను సన్మానించారు.

# అక్షిత చారిటబుల్ ట్రస్టు ద్వారా కుట్టు మిషన్లు పంపిణీ

### అక్షిత చారిటబుల్ ట్రస్ట్ కి ప్రత్యేక అభినందనలు : వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ

**దేవనకొండ జులై 23 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో అక్షిత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్లు ఎఫ్ ఆర్ హై స్కూల్ లో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ అధ్యక్షత వహించారు.కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్లు మహిళలకు ఎంతో ఉపయోగపడతాయని దీని ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటమే కాకుండా కుటుంబానికి ఎంతో చేయూతనిస్తా యని ఆమె అన్నారు. మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి కోసం ఈ కుట్టు మిషన్లు మహిళలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల





కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ జడ్పిటిసి ఉచ్చిరప్ప, పల్లె దొడ్డి రాజశేఖర్ గౌడ్ ,నెల్లిబండ్ల మల్లికార్జున,కోటకొండ రంగడు, చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ మహేష్ కుమార్, ట్రస్ట్ కన్వీనర్ అంజి స్వామి, ట్రస్ట్ మెంబర్ విజయభాస్కర్, మహేష్ కుమార్, ట్రస్ట్ మెంబర్ కౌలుట్ల, పల్లె దొడ్డి లక్ష్మన్న, అల్లారుదిన్నె మాజీ ఎంపీటీసీ రామారావు నాయుడు, ఎఫ్ఆర్ఐ స్కూల్ కరస్పాండెంట్ పి రఘునాథ, ఈ సమావేశానికి హాజరైన సోదరీమణులు తదితరులు హాజరయ్యారు.

### 27వ తారీకు సిఐటి మండల మహాసభలను

## జయప్రదం చేయండి

**కర్నూలు జులై 23సూర్య న్యూస్** ప్రజాసంఘాల ఆఫీసులో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ షాజహాన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులుజి.శ్రీధర్



మండల నాయకులు వి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ముందుగా కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ గారికి సంతాపం ప్రకటించడం జరిగింది. ఆదివారం జరగబోయే మండల మహాసభను విజయవంతం చేయాలని అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పాటై సం వత్సరం అయిపోయిన అంగన్వాడి టీచర్ల సమస్య అలాగే వీఆర్ఏల వేతనం గురించి టిఎ డిఎ గురించి ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు గురించి స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు ఇంతవరకు గుర్తుకు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ కుతెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారు అలాగే ఆశ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని వారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ధనుంజయ నాగభూషణం, రాజు మద్దయ్య, మళ్లీ గిడ్డయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

### చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా


# సాగునీటి విడుదల

**అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: బత్తుల**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి - ఎమ్మెల్యే బత్తుల నేతృత్వంలో ప్రారంభం**

**తూర్పుగోదావరి /రాజానగరం జూలై 23 సూర్య న్యూస్:** రైతు కళ్లలో ఆనందాన్ని చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాజానగరం ఎమ్మెల్యే బత్తులబల





రామకృష్ణ అన్నారు. నియోజక వర్గం లోని సాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన ఎత్తిపోతల పథకాల ద్వారానే ఆయకట్టుకు నీరు విడుదల అయ్యేలా కృషి చేశారు. చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా మంగళవారం రోజున ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు.ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ నియోజకవర్గంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పరిస్థితి, నిర్వహణ, మరమ్మతులు, నిధుల అవసరం, పెండింగ్ బిల్లులపై సమగ్ర నివేదికను తయారు చేసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నిమ్మల రామానాయుడుల దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నీటి విడుదలకు అనుమతి ఇచ్చిందని తెలిపారు.రాజానగరం రైతులకు సాగునీరు అందించడమే కాదు, వ్యవసాయాన్ని పండగలా మార్చడమే నా లక్ష్యం ప్రతి ఎకరాకు నీరు అందేలా చూస్తా అంటూ ఎమ్మెల్యే బత్తుల సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాగునీటి విడుదలతో రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

**చిన్నకొండేపూడిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు**

**మంత్రులకు ఘన స్వాగతం.. ప్రజల్లో ఉత్సాహం**

**తూర్పుగోదావరి /సీతానగరంజూలై 23సూర్య న్యూస్:** సుపరిపాలనకు తొలి అడుగు వేస్తూ..కూటమి ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కూర్చేందుకు ప్రారంభించిన కార్యక్రమం





రాజానగరం నియోజకవర్గం సీతా నగరం మండలం చిన్నకొండేపూడి గ్రామంలో మంగళవారం నిర్వహించా రు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, బీజేపీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ముందుగా గ్రామంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు.ఇంటింటికీ చేరి పథకాల వివరాలుఅనంతరం నేతలు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరాలు అందించారు. గత ఏడాదిలో ప్రభుత్వ చర్యల వల్ల జరిగిన మార్పులను గుర్తు చేస్తూ, ప్రజల అభిప్రాయాలు వినారు.మంత్రికి గ్రామస్థుల ఘన స్వాగతంమొట్టమొదటి సారి గ్రామాన్ని సందర్శించిన మంత్రి గొట్టిపాటికి గ్రామస్తులు హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టి ఘనంగా స్వాగతం పలికారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.కూటమి నేతల సమన్వయంతో ముందడుగుఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తుల్లో విశేష ఉత్సాహం కనిపించింది. ప్రభుత్వ పథకాలపై మరింత అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందని నేతలు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ఎమ్మార్వో, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

### సొంత నిధులతో పాల ఉత్పత్తిదారులకు...

## రూ.2,50.000 లక్షల పంపిణీ

**రుద్రవరం జూలై 23 సూర్య న్యూస్:** గతంలో విజయ పాల డైరీ చైర్మన్ గా పనిచేస్తున్న ఎస్ వి జగన్మోహన్ రెడ్డి రుద్రవరం మండల పై ప్రత్యేక దృష్టి సారించారు.ఆయన ప్రజలకు మరింత సేవ చేసేందుకు నిర్ణయించుకున్నారు.





బుధవారం ఎస్ వి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఎర్రగుడి దీన్నె పంచాయతీలోని మజర గ్రామమైన మాచినేని పల్లె గ్రామాన్ని ఎంపిక చేసుకున్నారన్నారు. విజయ డైరీ పాల చైర్మన్ గా ఉన్న సమయంలో ప్రజలకు బర్రెల సబ్సిడీ లోన్లు ఇప్పించా మన్నారు. విజయ డైరీ అధిష్టాన మేరకు ఎస్ వి జగన్మోహన్ రెడ్డి ఆయన సొంత నిధులతో ప్రతి పాల ఉత్పత్తిదారునికి 1 లీటరుకు మరో రెండు రూపాయలు చెల్లించేందుకు ముందుకు వచ్చారన్నారు .సుమారు గ్రామంలో 35 మంది పాల ఉత్పత్తిదారులు ఉండగా వారికి లీటరు పాలపై అదనంగా రెండు రూపాయల ప్రకారం సుమారు రూ 2,50.000 లక్షల రూపాయలు చెల్లించేందుకు ముందుకొచ్చినట్లు పాల ఉత్పత్తిదారులు తెలిపారు.కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి, మహేష్ మందపాటి రవి, సుబ్రహ్మణ్యం, కేశవ, శేఖర్, వీరభద్రుడు, మరియు పాల పత్తిదారులు పాల్గొన్నారు.

# కాకినాడ తీరప్రాంత రక్షణకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి

### లోక్ సభలో ప్రస్తావించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ బ్యూరో జూలై 23సూర్య న్యూస్ :** సముద్ర అలల కారణంగా కోతకు గురవుతున్న కాకినాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం లోక్ సభ లో రూల్ 377 కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. జాతీయ తీర పరిశోధనా కేంద్రం నివేదిక ప్రకారం కాకినాడ తీర ప్రాంతంలో 52.8% భూభాగం కోతకు గురవుతుందన్నారు. ఇది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిమని దీనివల్ల తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ, నేమాం, కొమరగిరి, అమీనాబాద్, సుబ్బంపేట వంటి గ్రామాల్లో ఇప్పటి వరకు 650 ఎకరాల భూమి, 1000 పైగా ఇళ్ళు సముద్రంలో కలిసిపోయినట్టు నివేదికలు చెబుతున్నాయన్నారు.ఈ సమస్య వల్ల మత్స్యకారులు, రైతులతో పాటు జాతీయ ఖ్యాతిగాంచిన



ఉప్పాడ జమదాని చీరలు తయారు చేసే చేనేత కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.కోత రక్షణకు ఇప్పటి వరకు ఉపయోగించిన సీ వాల్స్, జియో బ్యాగ్స్ లు సత్ఫలితాలు ఇవ్వలేదని శాశ్వత పరిష్కారం కోసం కాకినాడ కోస్టల్ ఎరోషన్ మిటిగేషన్ ప్రాజెక్ట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ, జాతీయ తీర పరిశోధనా కేంద్రం (ఎన్.సి.సి.ఆర్) సహకారంతో రూపొందించిందని రూ. 323 కోట్లు వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ లో టెట్రాపాడ్, సీ వాల్స్, గ్రోయిన్స్, బీచ్ నరిష్మెంట్ తో కోతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. హోం మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్ట్ ను త్వరితగతిన ఆమోదించి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ( ఎన్డిఎంఏ ) ద్వారా తక్షణం అమలు చేయాలని తద్వారా కాకినాడ తీరప్రాంత ప్రజల ప్రాణాలు, ఆస్తులు, సంపదను కాపాడవచ్చునని తెలిపారు.